## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 104 శనివారం, జూలై 20, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2


## అధ్యక్ష రేసు నుంచి బైడెన్ ఔట్?


నేడో రేపో స్వీయ ప్రకటన?

కమలా హ్యారిస్‌కు మాత్రం మద్దతివ్వనంటున్న ప్రెసిడెంట్

రిపబ్లికన్ వర్గాల వెల్లడి

రేపటిలోగా ప్రకటనకు అవకాశం!..

అయితే కమలా హ్యారిసకు మద్దతివ్వనని స్పష్టీకరణ



2లో

### 4 నుంచి 12వ తరగతి వరకు

## సెమీ రెసిడెన్షియల్

రెసిడెన్షియల్ బదులు కూడా.. విద్యార్థులకు ఉచిత రవాణా!

ప్రీ స్కూళ్లుగా అంగన్‌వాడీలు!.. త్వరలో విద్యా కమిషన్ ఏర్పాటు

వర్సిటీలకు వీసీలు, సిబ్బంది నియామకం.. విద్యావేత్తలతో సీఎం

విద్యారంగ బడ్జెట్‌ను గణనీయంగా పెంచుతామని వెల్లడి

హైదరాబాద్: రాష్ట్రంలో విద్యా వ్యవస్థను మెరుగుపర్చడానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. త్వరలోనే విద్యా కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు నాణ్యమైన బోధన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.





## రాష్ట్రపతి పాలన విధించాలి

రాష్ట్ర పరిస్థితులపై ఢిల్లీలో 24న ధర్నా: జగన్

లా అండ్ ఆర్డర్ లేదనడానికి రషీద్ హత్యే నిదర్శనం

పల్నాడు ఎస్పీ మారిన రెండ్రోజులకే చంపారు

పథకం ప్రకారమే చంపి జిలానీ ఒక్కడిపైనే కేసా?

పథకాలివ్వకుండా బాబు మోసం చేస్తున్నారు

జనం ప్రశ్నించకుండా ఉండేందుకే భయానక వాతావరణం సృష్టి: జగన్

వినుకొండ: రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై ఢిల్లీలో 24న వైసీపీ ధర్నా చేస్తుందని ప్రకటించారు.

## నేర విచారణకు గవర్నర్లు అతీతులా?

361 ఆర్టికల్ న్యాయ సమీక్షకు సుప్రీం కోర్టు అంగీకారం

కేంద్రాన్ని ప్రతివాదిగా చేర్చాలని సూచన



# పేదల జీవితాలు మార్చాలి

ప్రతి సామాన్యుడికీ ఫలాలు అందాలి

సంపద సృష్టి విధానాలకు ప్రాధాన్యం

ఏఐ హబ్‌లుగా అమరావతి, వైజాగ్

వికసిత ఆంధ్రప్రదేశ్ కోసం విజన్-2047

నీతి ఆయోగ్‌తో భేటీలో చంద్రబాబు

రాష్ట్రంలో అట్టడుగు స్థాయిలో ఉన్న నిరుపేదల జీవితాలను మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం సచివాలయంలో సీఎంతో నీతిఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, సంస్థ ప్రతినిధులు సమావేశమయ్యారు.



అమరావతి: రాష్ట్రంలో అట్టడుగు స్థాయిలో ఉన్న నిరుపేదల జీవితాలను మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. శుక్రవారం సచివాలయంలో సీఎంతో నీతిఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, సంస్థ ప్రతినిధులు సమావేశమయ్యారు. వికసిత్ భారత్-2047కు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లుగానే వికసిత ఆంధ్రప్రదేశ్-2047 కోసం ప్రణాళికపై ఈ సమావేశంలో చర్చించారు. రాబోయే రోజుల్లో ఏపీ అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రాజెక్టులపై చర్చించారు. చంద్రబాబు తన గత అనుభవాలు, నిర్ణయాలు, వాటి ఫలితాలు, భవిష్యత్ ఆలోచనలను పంచుకున్నారు. దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికలతో ఏపీ పనిచేస్తుందన్నారు. 'వికసిత ఆంధ్రప్రదేశ్ కోసం విజన్-2047 సిద్ధం చేసుకుని ప్రయాణం సాగించాలి. పేదరికం లేని సమాజం సాధించాలి.

2లో

## డిసెంబరుకు గ్రూప్-2 వాయిదా..

డిప్యూటీ సీఎంను కలిసిన అభ్యర్థులు వాయిదా అంశాన్ని పరిశీలించాలని టీజీపీఎస్సీ

చైర్మన్‌కు సూచించిన భట్టి పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన కమిషన్

హైదరాబాద్: గ్రూప్-2 పరీక్షలు వాయిదా పడ్డాయి. ఆగస్టు 7, 8వ తేదీల్లో జరగాల్సిన ఈ పరీక్షలను డిసెంబరుకు వాయిదా వేశారు.

2లో

## సర్కారు మార్గదర్శకాలే మాఫీకి మరణ శాసనాలు..

సర్కారు మార్గదర్శకాలే మాఫీకి మరణ శాసనాలు..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



# వాన.. వరద!

రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేని వర్షం.. తూర్పు, పశ్చిమలో ఎర్ర కాలువ కన్నెర్ర

నీట మునిగిన పలు గ్రామాలు.. గోదావరికి భారీ వరద.. సముద్రంలోకి 4 లక్షల సెక్కులు

ఉత్తరాంధ్రలో స్తంభించిన జనజీవనం.. కోనసీమ, పశ్చిమ, విశాఖ జిల్లాల్లో నేడు స్కూళ్లకు సెలవు

తూర్పులో ఒకరు, కోనసీమలో ఒకరు మృతి.. 15 వేలకుపైగా ఎకరాల్లో అన్నదాతకు నష్టం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి వాయుగుండంగా మారటంతో రాష్ట్రంలోని ఉమ్మడి గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు సాధారణ జనజీవనంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు



# పేదల జీవితాలు మార్చాలి

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి, విశాఖపట్నం ఏఐ హబ్‌లుగా రూపొందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలి. రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఉన్నాం. ప్రతి సామాన్యుడికీ ఫలాలు అందాలి. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే విధానాలు ఉండాలి. రాయలసీమలో హార్టికల్చర్ ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు వస్తే రైతులు లబ్ధి పొందుతారు. సంపద సృష్టికి దోహదపడే విధానాలకు విజన్ డాక్యుమెంట్‌లో ప్రాధాన్యం ఇవ్వాలి' అని చంద్రబాబు అన్నారు. వికసిత ఆంధ్రప్రదేశ్ విజన్ డాక్యుమెంట్‌పై భవిష్యత్‌లో మరిన్ని సమావేశాలు, సమాలోచనలు జరిపి విడుదల చేయనున్నారు. సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం శనివారం ఇక్కడ జరగనుంది. చంద్రబాబు అధ్యక్షతన ఆయన నివాసంలో మధ్యాహ్నం 2.30గంటలకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పార్టీ ఎంపీలు అనుసరించాల్సిన వ్యూహాన్ని చర్చిస్తారు.

**27న ఢిల్లీకి చంద్రబాబు**

సీఎం చంద్రబాబు 27న ఢిల్లీ వెళ్లనున్నారు. ఆ రోజున నీతి ఆయోగ్ సంస్థ తన గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తోంది. దీనికి దేశంలోని ముఖ్యమంత్రులు అందరినీ ఆహ్వానిస్తోంది. దీనికి హాజరు కావాలని ఆయన నిర్ణయించారు.

# నేర విచారణకు గవర్నర్లు అతీతులా?

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: ఎలాంటి క్రిమినల్ కేసులకు సంబంధించిన నేర విచారణ నుంచి అయినా గవర్నర్లకు రాజ్యాంగపరంగా రక్షణ కల్పించే రాజ్యాంగంలోని 361 అధికరణను పరిశీలించడానికి సుప్రీం కోర్టు శుక్రవారం అంగీకరించింది. పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ తనను లైంగికంగా వేధించారంటూ రాజ్‌భవన్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగిని దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. తాను దీనిపై ఫిర్యాదు చేసినా గవర్నర్‌ను విచారించడం లేదని తెలిపింది. రాజ్యాంగ పదవుల్లో ఉన్న వారు తప్పు చేసినా ఈ అధికరణను అడ్డుపెట్టుకుని విచారణను తప్పించుకుంటున్నారని, కాబట్టి 361 ఆర్టికల్‌పై న్యాయ సమీక్ష చేయాలని, క్రిమినల్ కేసుల నుంచి మినహాయింపు పొందకుండా తగు మార్గదర్శకాలు జారీ చేయాలని ఆ మహిళ విజ్ఞప్తి చేసింది. ఈ కేసును విచారణకు స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం ఈ కేసులో కేంద్రాన్ని కూడా ప్రతివాదిగా చేర్చాలని పిటిషనర్‌ను కోరింది. దీనిపై స్పందన తెలపాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో న్యాయస్థానానికి తమ సహాయాన్ని అందించాలని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణిని కోర్టు కోరింది. రాజ్యాంగ విధుల్లో ఉన్నప్పుడు రాష్ట్రపతి గానీ, గవర్నర్ గానీ ఏ న్యాయస్థానానికి జవాబుదారీ కాదని, ఈ విషయంలో వారికి అధికరణ 14 నుంచి మినహాయింపు ఉంటుందని 361 అధికరణ చెబుతున్నది.

**నీట్-ఎస్ఎస్ నిర్వహించకపోవడంపై కేంద్రానికి నోటీసులు**

నీట్ సూపర్ స్పెషాలిటీ పరీక్షను 2024లో నిర్వహించరాదని నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) తీసుకున్న నిర్ణయంపై స్పందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎమ్‌డీ, ఎంఎస్, డీఎన్‌బీ వంటి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు గల వైద్యులు లేదా వాటికి సమానమైన విద్యార్హతలు గలవారు ఈ ప్రవేశ పరీక్షను రాస్తారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైనవారు సూపర్ స్పెషాలిటీ కోర్సుల్లో చేరవచ్చు. 13 మంది దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం స్పందిస్తూ, కేంద్ర ప్రభుత్వం, ఎన్ఎంసీ, మెడికల్ కౌన్సెలింగ్ కమిటీలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 26కు వాయిదా వేసింది.

# డిసెంబరుకు గ్రూప్-2 వాయిదా..

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ (టీజీపీఎస్సీ) శుక్రవారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేసింది. వరుసగా పోటీ పరీక్షలు ఉన్నందున గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేయాలని అభ్యర్థులు కోరుతున్న విషయం తెలిసిందే. ఈ నెల 18న ప్రారంభమైన డీఎస్సీ పరీక్షలు ఆగస్టు 5 వరకు కొనసాగనున్నాయి. వెంటనే ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు ఉన్నాయి. దీంతో ఈ పరీక్షలను వాయిదా వేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో గ్రూప్-2 అభ్యర్థులు, నిరుద్యోగులు శుక్రవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిశారు. గ్రూప్-2 పరీక్షలను డిసెంబరులో నిర్వహించడానికి ఉన్న సాధ్యాసాధ్యాలపై అధికారులతో చర్చిస్తామని భట్టి చెప్పారు. వెంటనే టీజీపీఎస్సీ ఛైర్మన్ మహేందర్‌రెడ్డికి ఫోన్ చేసి, పరీక్షలను డిసెంబరు చివరి వారానికి వాయిదా వేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఉద్యోగ ఖాళీలను గుర్తించి, త్వరలోనే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తామని భట్టి తెలిపారు. ప్రభుత్వాన్ని బెదిరించి, కేసుల పాలైతే అభ్యర్థులే నష్టపోతారని అన్నారు. స్వార్థ రాజకీయాలతో కొందరు చేసే కుట్రల్లో ఇరుక్కుని నష్టపోవద్దని అభ్యర్థులకు హితవు పలికారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారి కోసం నియోజకవర్గాల్లో అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభిస్తామన్నారు. మంత్రి భట్టి సూచనల తర్వాత గ్రూప్-2 పరీక్షలను డిసెంబరుకు వాయిదా వేస్తున్నట్లు టీజీపీఎస్సీ ఓ ప్రకటనలో తెలిపింది. అయితే పరీక్షల తేదీలను మాత్రం ప్రకటించలేదు. గ్రూప్-2 పరీక్షలను వాయిదా వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం నిరుద్యోగుల విజయమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ తెలిపారు. నిరుద్యోగులకు మద్దతుగా బీజేపీ చేసిన పోరాటానికి ప్రభుత్వం దిగి వచ్చిందన్నారు. కొత్త తేదీల ప్రకటనతో పాటు పోస్టుల సంఖ్య పెంపుపై కూడా సానుకూల నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సర్కారు మార్గదర్శకాలే మాఫీకి మరణ శాసనాలు..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: రాష్ట్రంలో రుణమాఫీ అయిన రైతులకన్నా.. కంటతడి పెట్టిన కుటుంబాలే ఎక్కువగా ఉన్నాయని, సర్కారు రూపొందించిన మార్గదర్శకాలు రుణమాఫీ పథకానికి మరణ శాసనాలయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అన్నివిధాలా అర్హతఉన్నా.. ఎందుకు రుణమాఫీ కాలేదో చెప్పేవారేలేరని, .రైతుల గోడు వినేవారే లేరని శుక్రవారం 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఆందోళనలో ఉంటే సంబరాలు జరుపుకోవడమేంటని ప్రశ్నించారు. జూన్‌లో వేయాల్సిన రైతుభరోసా.. జూలై వచ్చినా రైతుల ఖాతాలో వెయ్యలేదని, కౌలు రైతులకు.. ఇస్తానన్న రూ.15 వేలు ఇయ్యనేలేదన్నారు. పేదరికలో నిర్మూలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలో రెండోస్థానంలో ఉందని నీతిఆయోగ్ నివేదికలో పేర్కొనడం హర్షణీయమని కేటీఆర్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. పదేళ్లపాటు తెలంగాణలో పేదరిక నిర్మూలనతోపాటు సుస్థిర అభివృద్ధికోసం కేసీఆర్ చిత్తశుద్ధితో కృషి చేశారన్నారు. తాజాగా విడుదల చేసిన సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (ఎస్‌డీజీ) లెక్కలే ఇందుకు నిదర్శనమని చెప్పారు.



# వాన.. వరద!

(మొదటి పేజీ తరువాయి)

నీట మునిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లోని ఎర్రకాలువ కన్నెర్ర చేయడంతో పదుల సంఖ్యలో గ్రామాలు, వందలాది ఎకరాల పంట పొలాలు నీట మునిగాయి. తూర్పుగోదావరి జిల్లాలోని పలు ప్రాంతాలు జలదిగ్బంధమయ్యాయి. రాజమహేంద్రవరంలో పల్లపు ప్రాంతాలు నీటమునిగాయి. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు జిల్లాలో 1922.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.పశ్చిమ గోదావర్లిలో భారీ వర్షాలకు ప్రధాన పట్టణాల్లో డ్రైయిన్లు పొంగిపొర్లాయి. ఎర్రకాలువ ఉప్పొంగి.. వరద బీభత్సం సృష్టించింది. తాడేపల్లిగూడెం రూరల్ మండలం మాధవరం, జగన్నాథపురం, నందమూరు, మారంపల్లి, అప్పారావుపేట, వీరంపాలెం గ్రామాల్లో వందలాది ఎకరాలు మునిగిపోయాయి.కోనసీమ జిల్లాలో వర్షాల కారణంగా జనజీవనం స్తంభించింది. వరి పొలాలు, వరి నారుమడులు ముంపునకు గురయ్యాయి. కలెక్టరేట్, ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశారు. ముందు జాగ్రత్తగా తొమ్మిది మండలాలకు జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించారు. వేల ఎకరాల్లోవరి పొలాలు పూర్తిగా నీట మునిగాయి. పి.గన్నవరం పరిధిలోని గంటిపెదపూడి శివారు బూరుగులంక, పెదపూడిలంక, అరిగెలవారిపేట, ఉడిమూడి శివారు ఉడిమూడిలంక గ్రామస్తులు ఇంజన్ పడవలపైనే రాకపోకలు సాగిస్తున్నారు.అల్లూరి జిల్లా చింతూరు డివిజన్‌లోని చింతూరు, కూనవరం, వరరామచంద్రపురం, ఎటపాక మండలాల్లో ఎడతెరపిలేని వర్షం కారణంగా వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చింతూరు, వీఆర్‌పురం మండలాల ప్రధాన రహదారిపై జల్లేరు గూడెంవాగు పొంగి ప్రవహిస్తోంది. ఉమ్మడివరం వద్ద వాగు ఉధృతికి వంతెన సైడ్ బర్మ్ కోతకు గురైంది. ఎటపాకలో పత్తి, వరి నారు నీట మునిగింది. కూనవరం మండలంలో శబరి, సీలేరు, గోదావరి నదుల సంగమం ఉధృతి దాల్చింది.ఏలూరు జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో కొండ వాగులు, ఎర్రకాలువ, తమ్మిలేరు ఉధృతంగా పొంగుతున్నాయి. తమ్మిలేరు వరద కారణంగా ఏలూరులో ప్రాణనష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రకటించారు. జిల్లాలోని 12 మండలాల్లోని తహసీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పార్థసారథి విజ్ఞప్తిచేశారు. శుక్రవారం మధ్యాహ్నానికి కొగువారిగూడెం ఎర్ర కాలువ ప్రాజెక్టు నుంచి 12,713 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. గడచిన 24 గంటల్లో జిల్లాలో అత్యధికంగా వేలేరుపాడు మండలంలో 26.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.అల్లూరి జిల్లాలో 5రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. జిల్లాలో గోదావరి ముంపు ప్రాంతాలున్న చింతూరు డివిజన్ పరిధిలోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. అత్యవసర సహాయం కోసం 08935293120, 08935293448కు కాల్ చేయాలని సూచించారు.శ్రీకాకుళం జిల్లాలో వర్షాల కారణంగా చెరువులు, పంట పొలాల్లో నీరుచేరింది. అన్ని మండలాల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. పునరావాస కేంద్రాలు కూడా సిద్ధం చేయాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లాలో ఎడతెరపి లేకుండా వర్షాలతో కట్టలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ వాగుపై ఉన్న వంతెనలపై రాకపోకలను నిలిపేశారు. కృష్ణాజిల్లాలో ఒక మోస్తరు నుంచి భారీవర్షం కురిసింది. గుడ్లవల్లేరు మండలంలోని వడ్లమన్నాడు డ్రెయిన్ మచిలీపట్నం, చల్లపల్లి, ఘంటసాల మండలాల పరిధిలోని గుండేరు, శివగంగ డ్రెయిన్‌లు పొంగి ప్రవహిస్తున్నాయి.

# రాష్ట్రపతి పాలన విధించాలి

(మొదటి పేజీ తరువాయి)

పల్నాడు జిల్లా వినుకొండలో ఇటీవల హత్యకు గురైన వైసీపీ కార్యకర్త షేక్ రషీద్ కుటుంబాన్ని శుక్రవారం సాయంత్రం ఆయన పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఆనక 'ఎక్స్'లోనూ స్పందించారు. రాష్ట్రంలో లా-అండ్-ఆర్డర్ లేదని, 45 రోజుల టీడీపీ పాలనలో 306 రాజకీయ హత్యలు, 300కి పైగా హత్యాయత్నాలు, 560 చోట్ల ప్రైవేటు ఆస్తుల ధ్వంసం, 490 చోట్ల ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం, వెయ్యికి పైగా దౌర్జన్యాలు, దాడులు జరిగాయని, అనేక చోట్ల టీడీపీ వేధింపులను భరించలేక ప్రజలు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. ఈ సమయంలో విలేకరులు ప్రశ్నించబోగా.. 'ఆగాగు... నువ్వు ఆంధ్రజ్యోతి విలేకరివైనంత మాత్రాన మాట్లాడేప్పుడు మధ్యలో ప్రశ్నించడం వల్ల ఫ్లో పోతుంది' అని ఆయన వారించారు. తర్వాత ఎక్కడి దాకా మాట్లాడానంటూ పక్కనే ఉన్న మాజీ మంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాలరెడ్డిని అడిగి మళ్లీ ప్రారంభించారు. రాష్ట్రంలో లా-అండ్-ఆర్డర్ లేదనడానికి వినుకొండలో రషీద్ హత్యే నిదర్శనమన్నారు. టీడీపీకి చెందిన వ్యక్తి నడిరోడ్డుపై తమ కార్యకర్త రషీద్‌ను నరికి చంపడం అత్యంత దారుణమన్నారు. పల్నాడు జిల్లా ఎస్పీగా శ్రీనివాసరావు వచ్చిన రెండ్రోజుల్లోనే ఈ హత్య జరగడం పథకంలో భాగమేనని ఆరోపించారు. గతంలో జిల్లా ఎస్పీగా ఉన్న రవిశంకర్‌రెడ్డిని ఎన్నికల ముందు అన్యాయంగా తప్పించి ఎస్పీగా బింధు మాధవ్‌ను తీసుకొచ్చారని.. ఎన్నికల కమిషన్ ఆయన్ను సస్పెండ్ చేసి ఎస్పీగా మల్లికను నియమించిందని అన్నారు. టీడీపీ నాయకుల మాట వినడం లేదని, ఆమెను బదిలీపై పంపి టీడీపీకి అనుకూలమైన శ్రీనివాసరావును తీసుకొచ్చిన రెండ్రోజులలోనే రషీద్ హత్య జరిగిందని చెప్పారు. రషీద్‌ను పథకం ప్రకారం హత్య చేసి జిలానీ ఒక్కడిపైనే కేసుపెట్టి వదిలేయడం సరికాదని, హత్యకు సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిన చంద్రబాబు పథకాలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. 18 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ.1,500, చదువుకునే ప్రతి పిల్లాడికి రూ.15 వేలు ఇస్తానని మోసం చేశారన్నారు. ఢిల్లీలో 24 శాంతియుతంగా ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. రషీద్ తల్లిదండ్రుల వద్ద కూర్చుని జగన్ మాట్లాడుతూ.. ఆర్థికంగా ఆదుకుంటామని చెప్పారు. కోర్టులో న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి న్యాయవాదిని ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయకపోతే.. ఢిల్లీలో పెద్దల సాయంతో పోరాడి తాను న్యాయం చేస్తానన్నారు. రషీద్ పార్టీ కోసమే బతికాడని, రాజకీయ కక్షతోనే టీడీపీకి చెందిన జిలానీ తమ కుమారుడిని చంపారని తల్లిదండ్రులు విలపించారు. గొడవలతో సంబంధం లేని రషీద్‌ను చంపడం దారుణమని జగన్ అన్నారు. రషీద్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి వెళ్లిపోయారు. రాష్ట్రంలో శాంతి ?భద్రతలు క్షీణించాయని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ప్రధాని మోదీకి లేఖ రాశారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే.. తమకు ఓటు వేయని వారిని లక్ష్యంగా చేసుకుందన్నారు. వైసీపీ శ్రేణులను హింసిస్తున్నారని, వారిపై దాడులు చేస్తున్నారని..

# అధ్యక్ష రేసు నుంచి బైడెన్ ఔట్?

(మొదటి పేజీ తరువాయి)

వాషింగ్టన్: వృద్ధాప్యంతో, అనారోగ్యంతో సతమతమవుతున్నా.. ప్రసంగాలు, డిబేట్ల సమయంలో తడబడుతూ సమర్థంగా వాదనలు వినిపించలేకపోతున్నా.. రెండోసారి అధ్యక్ష పదవిలో కొనసాగి తీరతానని భీష్మించుకున్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ (81).. ఇప్పుడు వెనక్కి తగ్గుతున్నట్లు తెలిసింది. డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా తప్పుకొనేందుకు అంగీకరించిన ఆయన..ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ అభ్యర్థిత్వానికి మద్దతివ్వడానికి మాత్రం నిరాకరించారని ఆ పార్టీ వర్గాలను ఉటంకిస్తూ జర్నలిస్టు, న్యూస్‌మ్యాక్స్ చానల్ వ్యాఖ్యాత మార్క్ హాల్పెరిన్ వెల్లడించారు. ఆదివారంలోపు ఆయన తన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశముందని గురువారం తెలిపారు. అయితే దీనిపై బైడెన్ గానీ, ఆయన ప్రచార బృందం గానీ ఇంతవరకు స్పందించలేదు.అభ్యర్థిని అధికారికంగా ఖరారుచేసేందుకు డెమోక్రాటిక్ పార్టీ జాతీయ సదస్సు వచ్చే నెలలో జరుగనుంది. బైడెన్‌కు నిన్నమొన్నటిదాకా అండగా నిలబడిన మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా, ప్రతినిధుల సభ మాజీ స్పీకర్ నాన్సీ పెలోసీ.. ఇటీవలి కాలంలో ఆయన అనారోగ్యంపై ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తాజాగా ఆయనకు కొవిడ్ సోకింది. ఆయన విజయావకాశాలు బాగా తగ్గిపోయాయని ఒబామా పార్టీ సన్నిహితులతో అన్నారు. బైడెన్ అనారోగ్యం ఆందోళన కలిగిస్తోందని.. ఈ నేపథ్యంలో రెండోసారి బరిలో దిగే అంశంపై ఆయన తీవ్రంగా ఆలోచించాలని సూచించినట్లు 'వాషింగ్టన్ పోస్ట్' పత్రిక తెలియజేసింది. మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌తో కొన్నాళ్ల కింద జరిగిన డిబేట్‌లో బైడెన్ తేలిపోయాక.. చాలా మంది డెమోక్రాటిక్ సెనేటర్లు, ప్రతినిధుల సభ సభ్యులు, సీనియర్ నేతలు ఆయన తప్పుకోవాలని డిమాండ్ చేయడం మొదలుపెట్టారు.

# 4 నుంచి 12వ తరగతి వరకు సెమీ రెసిడెన్షియల్

అంగన్‌వాడీలను ప్రీస్కూళ్లుగా మార్చే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు. మూడో తరగతి వరకు ప్రీస్కూళ్లలోబీ 4 నుంచి 12వ తరగతి వరకు సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. నాణ్యమైన బోధన, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి పలువురు విద్యావేత్తలతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 11 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టుల నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. ఏడాదికి రెండుసార్లు టెట్ నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలుతెరిచిన రోజే పిల్లలందరికీ యూనిఫాంలు, పాఠ్య పుస్తకాల అందజేయడంతోపాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా బడుల్లో మౌలిక వసతుల కల్పన చేపట్టినట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని, విద్యావేత్తలు ఇచ్చే మంచి సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరాం, పి.ఎల్.విశ్వేశ్వరరావు, శాంతా సిన్హా, ఆల్దాస్ జానయ్య, పద్మజా షా, లక్ష్మీనారాయణ, మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి విద్యా వ్యవస్థ బలోపేతానికి పలు సూచనలు చేయడంతో పాటు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం రేవంత్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీల్లో కార్యకర్తలకు బోధించే నైపుణ్యం ఉండడం లేదని, సరైన వసతులు లేవని చెప్పారు. వాటిని ప్రీ స్కూళ్లుగా మార్చి, వలంటీర్లను తీసుకొని వారికి అవసరమైన శిక్షణ ఇచ్చే యోచన చేస్తున్నట్లు తెలిపారు. ఇక నాలుగో తరగతి నుంచి 12వ తరగతి దాకా సెమీ రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలకు వెళ్లేందుకు విద్యార్థులకు ప్రభుత్వమే ఉచిత రవాణా సదుపాయం కల్పించాలనే యోచనలో ఉన్నట్లు చెప్పారు.

**నేను, భట్టి సర్కారీ బడిలోనే చదివాం..**

పదేళ్లుగా యూనివర్సిటీల్లో బోధనా సిబ్బంది నియామకం జరగలేదని, వీసీలు లేరని ప్రొఫెసర్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సీఎం.. ఇప్పటికే సెర్చ్ కమిటీలు వేశామని, త్వరలోనే వీసీల నియామకం పూర్తవుతుందని తెలిపారు. యూనివర్సిటీలకు డెవలప్‌మెంట్ గ్రాంట్లు ఇవ్వాలని, ప్రతి వర్సిటీలో వివిధ అంశాలపై లోతైన చర్చ జరగాలని, అధ్యయన కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రొఫెసర్ జానయ్య ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. విద్యా సూచికలో తెలంగాణ అట్టడుగున ఉందని, తామంతా ఉస్మానియా విశ్వవిద్యాలయంలోనే చదువుకున్నామని, ప్రస్తుతం అక్కడా విద్యా ప్రమాణాలు పడిపోయాయని ప్రొఫెసర్లు హరగోపాల్, శాంతా సిన్హా ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి తాము ఇప్పటికే మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్‌తో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామని సీఎం తెలిపారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# రైతు రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

## అభినందనలు తెలుపుతున్న రైతన్నలు

## కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్



ఎల్కతుర్తి జులై 19 జనసముద్రం న్యూస్:హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజక వర్గం ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ విలెకరులతో మాట్లాడుతూ రుణమాఫీ తెలంగాణ ప్రగతికి నాంది అని వ్యాఖ్యానించారు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. లక్షలోపు పంటరుణాలను మాఫీ చేసింది వ్యవసాయ శాఖ రుణమాఫీ నిధులు విడుదల కాగా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి అని రాష్ట్రంలో రైతు రాజ్యం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే సాధ్యం అని అన్నారు పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేనిది కాంగ్రెస్ ప్రభుత్వం నెలలలోనే చేసి చూపించిందని రూ. లక్ష లోపు రుణమాఫీ అయిన సందర్భంగా రైతు లోకానికి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు కర్షకుల కష్టసుఖాలు తెలిసిన రైతు ప్రభుత్వం మాది అందుకే వరంగల్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో రైతులకు ఇచ్చిన రుణ మాఫీ హామిని నిలబెట్టుకున్నాం అని దేశచరిత్రలో కనీవిని ఎరుగని విధంగా అన్నదాతలకు ఏక కాలంలో రూ. రెండు లక్షల వరకు పంట రుణాల మాఫీ చేసుకుంటున్న శుభసందర్భం ఇది. లక్షలాది మంది రైతుల ఖాతాల్లోకి ఇప్పటికే రూ. లక్ష జమ కావడంతో వారంతా రుణ విముక్తులయ్యారు. యావత్ తెలంగాణ రైతాంగం రుణమాఫీ పండగ చేసుకుంటోందని అన్నారు రైతులంతా సంబరాలు చెసుకుంటు ఉంటే ఓర్వలేని సన్నాసులు ఉనికి కోసం విమర్శలు చెస్తున్నారు అని రాష్టంలో బుణ విముక్తులైన వారిలో హుస్నాబాద్ నియోజక వర్గం ద్వితీయ స్ధానంలో ఉండడం జరిగింది అని మా హుస్నాబాద్ నియోజక వర్గ రైతుల పక్షాన ఒక రైతు బిడ్డగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరియు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు బిసి మరియు రవాణా శాఖ మంత్రి వర్యులు పోన్నం ప్రభాకర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు



# హుజురాబాద్ లో బోనాల ఉత్సవాలు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్// తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బోనాల ఉత్సవాలను అల్ఫోర్స్ జీనియస్ స్కూల్ హుజూరాబాద్ లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో అల్ఫోర్స్ స్కూల్స్ చైర్మన్ డా.వి. నరేందర్ రెడ్డి పాల్గొని బోనాల ప్రత్యేకతను విద్యార్థులకు తెలియజేసారు.ఆషాడమాసంలో బోనాల ఉత్సవాలను జరుపు కుంటారు. బోనం అనగా భోజనం అని అర్థం . ఆషాడ మాసంలో అమ్మవారు తమ పుట్టింటికి వెళతారు . అమ్మవారిని బోనంతో ఎదుర్కొని ఓడి బియ్యం, చీరే,సారెలను అమ్మ వారికి అందించి పూజిస్తారు. విద్యార్థులు చదువుతో పాటుగా తమ సంస్కృతి ఆచార సంప్రదాయాలను గురించి తెలుసుకోవాలని చైర్మన్ గారు విద్యార్థులకు సందేశం అందించడం జరిగింది. అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రెడ్ డే వేడుకల్లో పాల్గొని చిన్నారులు అద్భుత ప్రసంగం చేశారు. గురువారం జరిగిన హౌజు ఎలక్షన్స్ విజేతలకు బహుమానాలు అందివడం జరిగింది.ఈ కార్యక్రమం లో చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి,ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల నోళ్లు మూయించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎండి షాబొ ద్దీన్



చిగురుమామిడి జూలై 19 ( జన సముద్రం )కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, విలేకరుల సమావేశంలో మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి షాబోద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల గడవకముందే బీహార్ ఎస్ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరించారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పరిపాలన చేసిన రైతులకు ,ప్రజలకు ఏమి పనులు, త్వరగా పెట్టింది ఏమి లేదని, ప్రజల పక్షాన నిలబడ్డ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒకటినని, బడుగు బలహీన వర్గాలకు మరెన్నో సంక్షేమ పథకాలు తీసుకురావడానికి కృషి చేస్తున్న, మంత్రి పొన్నం ప్రభాకర్ కు చిగురుమామిడి మండల ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటారని ఆయన అన్నారు.ఎన్నకల మేనిఫెస్టో లో ప్రవేశ పెట్టిన విధంగా ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయలు రుణ మాఫీ చేసిన,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు,రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి వర్యులు పోన్నం ప్రభాకర్ కు, కాంగ్రెస్ ప్రభుత్వానికి చిగురుమామిడి మండల మైనారిటీ సెల్ అద్యక్షులు ఎండి షోబోద్దీన్ చిగురుమామిడి మండల రైతుల పక్షాన ,హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపిన మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి షాబోద్దీన్.



# అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

జనసముద్రం న్యూస్. ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం వెళ్లేరుపాడు మండలం అల్లూరి నగరం లో గత రెండు రోజుల్లోగా కురుస్తున్న వర్షాలకు ఇళ్లల్లోకి నీరు ప్రవహించి ఉండడానికి అవకాశం లేక ఉన్న కొంతమంది నిరాశ్రయు ప్రజలకు పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా అశ్వరావుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దేగల రామచంద్ర రావు ఆధ్వర్యంలో భోజనాలు బిస్కెట్లు. ప్యాకెట్స్ వాటర్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ. కార్యక్రమంలో వేలేరుపాడు మండల ప్రెసిడెంట్ ఆదినారాయణ సెక్రటరీ సంజయ్ కుక్కునూరు మండల ప్రెసిడెంట్ యుగంధర్. బద్దిరెడ్డి రాజేష్. మంగ దొడ్డి సాయిచందు. నందం క్రాంతి. తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ నియోజకవర్గంలో పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించిన జక్కే వీరస్వామిగౌడ్

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్:హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన గీతా కార్మికుడు మాచర్ల నాగేశ్వర్ గౌడ్ తాటి చెట్టుపై నుండి పడి మృతి చెందాడు. అతని కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రభుత్వ పరంగా రావలసిన ఎక్సగ్రేషియా ఇప్పించటానికి కృషి చేస్తానని తెలిపారు.అదే గ్రామంలో గాజుల పర్శరాములు అనే వ్యక్తి రైలు ప్రమాదంలో మృతి చెందాడు అతని భౌతిక దేహానికి నివాళులు అర్పించారు.అదేవిదంగా వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన మడ్డి జగ్గయ్య గౌడ్ తాటి చెట్టుపై నుండి పడి తీవ్ర గాయాల పాలై మంచానికి పరిమితం అయ్యాడు అతన్ని పరామర్శించి ఎక్సగ్రేషియా ఇప్పించటానికి కృషి చేస్తానని హామీచ్చారు.ఈ సందర్భముగా జక్కే వీరస్వామిగౌడ్ మాట్లాడుతు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ , ఆబ్కారీ శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు ,బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం గౌడ్ ,త్వరగా కాటమయ్య రక్షణ కవచాలు అందరి గీతా కార్మికులకు త్వరలో అందించి గీతా కార్మికుల ప్రాణాలు కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విదంగా గీతా కార్మిక కుటుంబాలకు తక్షణ సహాయం కింద దహన సంస్కారాలకు హాస్పటల్ ఖర్చులకు తాడి కార్పొరేషన్ నుండి ఇచ్చే సహాయం త్వరగా అందించి కుటుంబాలను ఆదుకోవాలని బుర్ర వెంకటేశం ఐ ఏ ఎస్ గారికి విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు



బొమ్మిడి గణపతి రాజ్ గౌడ్ జిల్లా గౌడ సంగం నాయకులు పల్లెర్ల కొమురయ్య గౌడ్ గ్రామాల గౌడ సంఘము నాయకులు బోనాగని రమేష్ గౌడ్ మడ్డి మహేష్ గౌడ్ పలువురు గౌడ సోదరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారి

## సహస్రకు కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ చేయూత

## ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్//నిరుపేద, రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబానికి చెందిన చిన్నారికి అనారోగ్యం సమస్య రాగా, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ మానవతా హృదయంతో చిన్నారి చికిత్సకు సహకరించారు.శుక్రవారం రోజు హుజు రాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కలిసిన ఆ కుటుంబం వొడితల ప్రణవ్ కు కాంగ్రెస్ పార్టీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంవావిలాల గ్రామానికి చెందిన మేడిపల్లి శ్రీనివాస్ స్వప్నలకు నాలుగేళ్ల కుమార్తె సహస్ర ఉంది. సహస్ర కు మెదడుకు సంబంధించి “థర్డ్ వెంట్రుకల్ సిస్టమ్” అనే వ్యాధితో బాధపడుతోంది. చిన్నారి చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రుల చుట్టూ తల్లిదండ్రులు తిరిగారు. చికిత్స కోసం రూ.2.50 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారు. కానీ అన్ని డబ్బులు చెల్లించలేని పరిస్థితిలో ఈ విషయాన్ని పలువురు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ప్రణవ్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా,వెంటనే స్పందించిన ఆయన ప్రభుత్వంతో చర్చించి రూ. 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయలను సిఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ ఓ సి మంజూరు



చేయించారు. నెల రోజుల క్రితం హైదరాబాద్ లోని నిమ్స్ లో సహస్రకు చికిత్స నిర్వహించగా ప్రస్తుతం ఆరోగ్యంగా ఉందని కుటుంబసభ్యులు తెలిపారు. పేదరికంలో ఉన్న తన చిన్నారి చికిత్సకు అండగా నిలిచి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎల్ వో సి ఇప్పించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబుకు చిన్నారి సహస్ర తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు బుుణమాఫీ పట్ల యువజన కాంగ్రెస్ సంబరాలు

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్: హుజూరాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సికి పాలభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేయడంతో కాంగ్రెస్ శ్రేణులు బ్యాండు భాజాలతో, టపాసులు కాల్చి, మిఠాయిలు పంచి, నృత్యాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ%ౌ% కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కరీంనగర్ జిల్లా రైతుల పక్షాన మరియు యువజన కాంగ్రెస్ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. రైతు రుణ మాఫీకి కృషిచేసిన జిల్లాకు సంబంధించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ శాసనసభ్యుడు, డిసిసి అధ్యక్షుడు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కనీవినీ ఎరుగని రీతిలో ఒకే విడుతలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. 2022 మే 6న వరంగల్ రైతు డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఈరోజు చేసిన లక్షలోపు రైతు రుణమాఫీ ద్వారా కరీంనగర్ జిల్లాలో 37, 745 రైతులు మంది రైతులు రుణమాఫీ లబ్ధి పొందారన్నారు.పదేళ్లు అధికారంలో ఉండి కేసీఆర్ 28 వేల కొట్లు రైతు రుణమాఫీ చేయలేకపోయారు కానీ ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఒకే విడతలో 31 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేస్తుందన్నారు. ఏకకాలంలో రైతు రుణ మాఫీ చేయడం పట్ల ప్రతిపక్షాల గుండెల్లో రైళ్ళు పరుగెత్తుతున్నాయని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పని మడమ తిప్పని విధంగా ఆగస్టు లోపే రుణ మాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదని, ఏకకాలంలో మాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న మాట ప్రకారం దమ్ముంటే హరీష్ రావు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రైతు రుణమాఫీ ద్వారా లబ్ధి పొందిన ప్రతి రైతుకు చేరే విధంగా కాంగ్రెస్ నాయకులు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సందమల్ల నరేష్, టేకుల శ్రావణ్, పంజాల సతీష్, బండ నవీన్, లంకదాసరి గంగరాజు, జంగ అనిల్, గడ్డం రాఘవేంద్ర, ఇప్పలపల్లి చంద్రశేఖర్, ముక్క మహేందర్, చల్లూరి విష్ణువర్ధన్, ముక్క రమేష్, ముక్క రవితేజ, జన్ను ప్రసాద్, బిట్ల సాయితేజ, కొంద్ర నాగరాజు, కొంద్ర బాలు, రాజేష్, అజయ్ పాల్గొన్నారు.



# విజిలెన్స్ విచారణ వేగంగా జరగాలి

## శాతవాహనలో అక్రమాలు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రామారపు వెంకటేష్, మచ్చ రమేష్



జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్:శాతవాహన యూనివర్సిటీలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ కమిటీ వేయడాన్ని ఏఐఎస్ఎఫ్ పక్షాన స్వాతిస్తున్నామని శాతవాహన యూనివర్సిటీలో పరీక్ష పత్రాల టెండర్ లో అవకతవకలు , రిటైర్డ్ ఉద్యోగుల ను మళ్ళీ ఇష్టానుసార నియామకాలు, ఉద్యోగ ప్రమోషన్లలో, కొత్త భవనాల నిర్మాణంలో, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నియామకాల్లో పూర్తి అవకతవకలు జరిగాయని గతంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేకసార్లు యూనివర్సిటీ ముందు ధర్నా, పై అధికారులకు విన్నవించగా నేడు విజిలెన్స్ తో విచారణ ఆదేశించడం సరైనదేనా ఈ విచారణ జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి విచారణ చేసి యూనివర్సిటీ సొమ్ము తిన్న అధికారులను, వారికి సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని వెంకటేష్, రమేష్ డిమాండ్ చేశారు



# మురికి కాలువను తలపిస్తున్న రోడ్డు

జనసముద్రం న్యూస్ (ఎర్రోల్ల బాబు)మేడ్చల్ - మల్కాజిగిరి జూలై:19జవహర్ నగర్ లోని మల్లికార్జున నగర్, గోదం నుండి రామాలయం, ఏకలవ్య స్కూలు వెళ్ళే రోడ్డు ప్రతి నిత్యం డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవటం వలన రోడ్లు మురికి కాలువ ను తలపిస్తుంది. ఇక్కడ నుండి రాకపోకలకు, స్కూలు పిల్లల కు, అంతే కాకుండా ప్రతి శుక్రవారం ఈ రోడ్డు పై సంత జరుగుతుంది. డ్రైనేజీ నుండి వచ్చే వాసనను జనాలు భరించలేక పోతున్నారు.ప్రతి సారి పారిశుద్ధకర్మికులు వచ్చి మరమ్మతులు చేసిన ఉపయోగం ఉండదు.ఈ సమస్యను త్వరగా అధికారులు స్పందించి పరిష్కరించాలని కాలనీ వాసులు కోరడం జరిగింది.



# సీఎం రేవంత్ రెడ్డికి చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరియాదాద్రి జన సముద్రం ప్రతినిధి:ఃభువనగిరిజిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో రైతు డిక్లరేషన్ వరంగల్ సభలో ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి నారు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మన ముఖ్యమంత్రి వర్యులు పిసిసీ ప్రెసిడెంట్ యనమల రేవంత్ రెడ్డి బట్టివిక్రమార్క డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలో రుణమాఫీ జరిగింది ఆగస్టు 15 వరకు పూర్తిగా అందరికీ రుణమాఫీ జరుగుతుంది కాబట్టి కాంగ్రెస్ సేవాదళ్ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు బోనగిరి పట్టణ గంజి మార్కెట్ యార్డ్ లో పాలాభిషేకం జరిగింది రైతులకు ఎంతో మేలు జరుగుతుందని రాబోయే రోజుల్లో కూడా ఇచ్చిన హామీలు మన ముఖ్యమంత్రివర్యులు నెరవేరుస్తారని కాంగ్రెస్ సేవాదళ్ వివరిస్తున్నాంతరపున రుణమాఫీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో రుణమాఫీ జరిగింది పేద ప్రజలకు రైతులకు ఈ కాంగ్రెస్ పార్టీ ఎన్నడు మేలు జరుగుతుంది మేలు చేస్తారు కాబట్టి కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే శిలా శాసనం ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన సోనియ గాంధీ రుణమాఫీతో రైతులకు రుణ విముక్తి చేసే భాగ్యం దక్కిందని అన్నారు పంద్రాగస్టు వరకు మాఫీ ప్రక్రియ అంత పూర్తవుతుంది అలాగే ఏకకాలంలో రుణమాఫీ ఓ చరిత్ర ఆత్మ కం చిన్నకార రైతులు కష్టాల్లో ఉన్న ఇప్పటికి ఇప్పుడు ఊరట కలుగుతుంది రైతన్నఅన్న ముఖంలో ఆనందం వెల్లి విరుస్తుంది జై కాంగ్రెస్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం జరిగింది ఎంతో మంది త్యాగాలతో వచ్చిన తెలంగాణ బిడ్డలకు రైతు రుణమాఫీ ఏటే కాలంలో కాంగ్రెస్ గవర్నమెంట్ రుణమాఫీ చేసింది ఏ రోజైనా పేదల పెన్నిధి కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ జనరల్ సెక్రెటరీ పుత్నకు ప్రమోద్ కుమార్ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ మాజీ చైర్మన్ బర్రె జాంగిర్ భువనగిరి అసెంబ్లీ ఇంచార్జ్ ఎండి వజిత్ భువనగిరి టౌన్ ఇంచార్జ్ సోమ రవీందర్ రెడ్డి బోనగిరి టౌన్ అధ్యక్షులు డాకూరిప్రకాష్ మండల కార్యదర్శి గోమారి ఎల్లారెడ్డి ఎండి అమిత్ పి చంద్రశేఖర్ అర్బన్ కాలనీ వీరేకర్ శ్రీనివాస్ మహంకాళి సురేష్ జాంగిర్ బాబా ఒగ్గు రమేష్ బర్ల ఉప్పలయ్య తల్జూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.





## వరద ప్రభావిత ప్రాంతాల్లో

## కలెక్టర్, ఎస్పీ , ఎమ్మెల్యే జారే ,సుడిగాలి పర్యటన

జన సముద్రం న్యూస్. అశ్వరావుపేట మండలం పరిధిలో గుమ్మడి వల్లి పెదవాగు ప్రాజెక్టు శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ సందర్శించారు. స్కిల్ వే పక్కన ఏర్పడిన భారీ గండిని జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఎస్పి రోహిత్ రాజుతో కలిసి పరిశీలించారు కాగా ప్రాజెక్టు పైనుంచి వచ్చే వరదను దృష్టిలో ఉంచుకొని అధికారులతో ఎమ్మెల్యే. కలెక్టర్ చర్చించారు. పరివాహక ప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం. ఎమ్మెల్యే జరే ఆదినారాయణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్. భోజనం ఏర్పాట్లు చేసి వడ్డించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొగాళ్ళపు చెన్నకేశవరావు. చిన్నంశెట్టి సత్యనారాయణ. జూపల్లి ప్రమోద్ . తుమ్మ రాంబాబు. ఎస్కే ముబారక్ బాబా. మిండ హరిబాబు.దండా బత్తుల నరేష్. నులకాని శ్రీను. ఆకుల శ్రీను. తదితరులు పాల్గొన్నారు.





## నిరుపేదల ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని

## సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు డిమాండ్

ఎల్కతుర్తి జులై 19 జన సముద్రం న్యూస్

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్కతుర్తి మండల ఆధ్వర్యంలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి ఊట్కూరి రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని పేదలకు రేషన్ కార్డులు ఇయ్యాలని రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అమలు చేయాలని లేని పక్షంలో జూలై 26న కలెక్టర్ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కార్య లక్ష్మను సిపిఐ జిల్లా సమితి సభ్యులు కామర వెంకటరమణ మర్రి శ్రీనివాసు సిపిఐ మండల సహాయ కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్ సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తొండమండయ్య నిమ్మల మనోహర్ మర్రి విజయ్ గడ్డం రాజనర్సు సూర మొగిలి వేముల కుమారస్వామి పిన్ రెడ్డి మోహన్ రెడ్డి పట్నం స్వామి పి అశోక్ రావు ఏం మల్లయ్య కర్రె రాజు జూపాక రవీందర్ గడ్డం లలిత మేకల విజయ పాటి సావిత్రి తండ రాధిక తదితరులు పాల్గొన్నారు



## రైతుల కోసం సర్వేస్ రోడ్డు మంజూరు

## చేసిన మంత్రి పొన్నం అభినందనలు తెలిపిన రైతన్నలు

ఎల్కతుర్తి జులై 19 జన సముద్రం న్యూస్ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ముంపుకు గురికాకుండా బాక్స్ కల్వర్ట్ మంజూరు ఎల్కతుర్తి రైతుల కోసం సర్వీస్ రోడ్ మంజూరు చేయించినందుకు, మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ధన్యవాదాలుగత ప్రభుత్వం తప్పుడు నిర్ణయం గత పాలకుల అనాలోచిత వైఖరి వాళ్ళ, జాతీయ రహదారి కోసం ప్రాజెక్ట్ సర్వే రిపోర్ట్ లో సర్వీస్ రోడ్డు బాక్స్ కల్వర్ట్ లేదు.ఈ సమస్య ను, స్థానిక కాంగ్రెస్ నాయకులు మంత్రి దృష్టి కి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సంబంధిత జాతీయ రహదారి సంస్థ ఢిల్లీ అధికారులతో మాట్లాడారు.మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో సంబంధిత అధికారులు ఈ రోజు క్షేత్ర స్థాయి పరిశీలనకు రావడం జరిగింది.ప్రాజెక్ట్ అలైన్మెంట్ లో మార్పులు చేయించి, రైతులకు మరియు ముంపు ప్రాంత కుటుంబాలకు న్యాయం చేసిన స్థానిక మంత్రివర్యులు, పొన్నం ప్రభాకర్ కి ఎల్కతుర్తి ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు

# ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన రామంచ దర్గా

## ఈనెల 21,22న పెద్ద ఎత్తున ఉర్సు ఉత్సవాలు

## దర్గా నిర్వాకుడు మహమ్మద్ కరీంఖాన్..



చిగురుమామిడి(జన సముద్రం)కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామంచలో షా అబ్దుల్ రెహ మాన్ జంగే షాహిద్ దర్గా సందల్ ఉత్సవాలు ఈనెల 21నుంచి నుండి ఘనంగా ప్రారంభం అవుతున్నట్లు దర్గా నిర్వాకుడు మహమ్మద్ కరీం ఖాన్ తెలిపారు.జిల్లాలోనే రెండో అతిపెద్దదిగా పేరున్న ఈ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా దర్గాను విద్యుత్ కాంతులతో అందంగా ముస్తాబు చేసినట్లు చెప్పారు.దర్గాలో 21నరాత్రి నుంచి 22న వేకువజాము వరకు ప్రత్యేక ప్రార్ధనలు కొనసాగుతాయని చెప్పారు.వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులు కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.సందల్ ఊరేగింపులో పాల్గొని దర్గాలో మొక్కలు తీర్చుకోవాలని కోరారు.దర్గా నేపథ్యం..దాదాపు 300ఏళ్ల క్రితం ఇస్లాం మత గురువు షా అబ్దుల్ రెహమాన్ ఈ ప్రాంతానికి వచ్చాడనీ,రామంచతో పాటు ఇతర గ్రామాల్లో తిరుగుతూ మత ప్రచారం చేస్తూ ఇక్కడే చనిపోయా డనీ, అప్పటి రామంచ గ్రామ పోలీస్ పటేల్ నర్ర గోపాల్ రెడ్డి తన పొలం నుంచి వ్యవసాయ పనులు చూసుకొని ఇంటికి వస్తుండగా ఒక చోట వెలుతురు కనిపించిందనీ, అదే చోట గోపాల్ రెడ్డి దర్గాను నిర్మించారని గ్రామస్తులు చెబుతుంటారు.అతని కుటుంబీకులు నర్ర వెంకట్ రెడ్డి, అతడి కుమారుడు నర్ర గోపాల్ రెడ్డి,నిర్వాహకుడు మహమ్మద్ కరీంఖాన్ ఆధ్వర్యంలో ఏటా ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా మహారాష్ట్ర, హైదరాబాద్ ఇతర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారని గ్రామస్తులు తెలిపారు. భక్తుల కోసం నిర్వాహకులు అన్ని సౌకర్యాలు కల్పించనున్నారు.గ్రామస్తుల సహకారంతో ఏటా నిర్వహిస్తున్నా... దర్గా నిర్వాహకుడు కరీం ఖాన్దర్గాకు వచ్చే భక్తుల కోసం,గ్రామస్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు కరీం ఖాన్ తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.ఉర్సు ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించినట్లు చెప్పారు

# ఆల్ ఫోర్స్ జీనియస్ స్కూల్లో బోనాల ఉత్సవాలు.

జన సముద్రం న్యూస్ (హుజురాబాద్) :ఈరోజు జరిగిన అల్ఫోర్ జీనియస్ స్కూల్లో ముందస్తు బోనాల పండుగ మరియు రెడ్ కలర్ డే సెలబ్రేషన్స్ జరిగినవి. దానికి ముఖ్య అతిథి అయిన ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు పాల్గొని బోనాల యొక్క ప్రత్యేకతను మరియు రెడ్ కలర్ డే ప్రత్యేకతలను గూర్చి విద్యార్థులకు వివరించారు. బోనాలు అనేది తెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా తెలంగాణలో జరుపుకునే ఒక ప్రముఖ పండుగ. ఈ పండుగ ప్రధానంగా ఆషాడ మాసంలో జరుపుకుంటారు. బోనం అనగా భోజనం అని అర్థం. ఆషాడ మాసంలో అమ్మవారు తమ పుట్టింటికి వెళతారు. అమ్మవారిని భోజనంతో ఎదుర్కొని ఒడిబియ్యం, చీరే, శారీలను అమ్మవారి కి అందించి పూజలు చేస్తారు. విద్యార్థులు చదువుతోపాటు తమ సంస్కృతి ఆచార సాంప్రదాయాలను గూర్చి తెలుసుకోవాలని చైర్మన్ సార్ విద్యార్థులకు సందేశం అందించడం జరిగింది. అలాగే ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రెడ్ డే వేడుకల్లో పాల్గొని చిన్నారులు అద్భుత ప్రసంగం చేశారు. నిన్న జరిగిన హౌస్ ఎలక్షన్స్ విజేతలకు మరియు ఐఐటి కి సంబంధించి ఐ ఎన్ జి టి 1 లో ప్రతిభ చూపిన వారికి బహుమానాలు అందించడం జరిగింది. బోనాలు అనేది తెలుగు రాష్ట్రాలలో బోనాలు అనేది తెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా తెలంగాణలో జరుపుకునే ఒక ప్రముఖ పండుగ. ఈ పండుగ ప్రధానంగా ఆశాడమాసంలో జరిగే అమ్మవారి పూజలు, సమర్పణలు ద్వారా జరుపబడుతుందిఅమ్మవారి అలంకరణ:లి స్కూల్ ఆవరణలో అమ్మవారి విగ్రహాన్ని అలంకరించి పూజలు చేశారు.బోనాల ప్రదర్శన:లి విద్యార్థులు బోనాలను (పాటర్ యొక్క కుంకుమ, పసుపు, నువ్వుల నూనె, కడుకులు, పూలు మొదలైనవి తో కూడిన పాత్రలను) తీసుకువచ్చి, అమ్మవారి ముందు అలంకరించారు. లిసాంస్కృతిక కార్యక్రమాలు:లి విద్యార్థులు బోనాల ఉత్సవానికి సంబంధించిన పాటలు, నృత్యాలు, నాటకాలు ప్రదర్శించారు.పరంపర మరియు చరిత్ర:లి బోనాల పండుగ పుట్టుక, ప్రాముఖ్యత, మరియు ఇతిహాసాలను గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించవచ్చు.స్నాక్స్ మరియు ప్రసాదం:లి బోనాలకు సంబంధించిన సాంప్రదాయక స్నాక్స్ మరియు ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ విధంగా స్కూల్లో బోనాలు పండుగను జరుపుకుంటే పిల్లలకు ఈ పండుగ గురించి అవగాహన కలిగించారు మరియు తమ సాంప్రదాయాల పట్ల గౌరవం, ప్రేమ పెంపొందించవచ్చు. తెలంగాణలో జరుపుకునే ఒక ప్రముఖ పండుగ. ఈ పండుగ ప్రధానంగా ఆశాడమాసంలో జరిగే అమ్మవారి పూజలు, సమర్పణలు ద్వారా జరుపబడుతుంది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత చైర్మన్ డాక్టర్. వి. నరేందర్ రెడ్డి గారు, ప్రధానోపాధ్యాయురాలు మరియు అధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# రైతుల కష్టసుఖాల్లో పాలు పంచుకునేది కాంగ్రెస్ పార్టీ యే

## రైతు సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం

కామేపల్లి జన సముద్రం జులై 19:రైతుల కష్టసుఖాల్లో పాలుపంచుకునేది కాంగ్రెస్ పార్టీయే నని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కొమ్మినేపల్లి రైతు వేదిక వద్ద జరిగిన రైతు సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు పండితాపురం బస్టాండ్ నుండి కొమ్మినేపల్లి రైతు వేదిక వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోరం మాట్లాడుతూ గతంలో మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ఇప్పుడు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రైతుల పంట రుణాలను మాఫీ చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని తెలిపారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దెబ్బతీసి అప్పుల కుప్పగా చేసిన గత బిఆర్ఎస్ పాలకులు పేదల అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, ఎంపీపీ బానోత్ సునీత రామదాస్, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, గబ్రు నాయక్, సునీత లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు భానోత్ సుజాత మంగీలాల్, పత్తే హమ్మద్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దమ్మాలపాటి సత్యనారాయణ,బానోత్ నరసింహ నాయక్, తహసిల్దార్ సుధాకర్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బి తారా దేవి, విద్యుత్ శాఖ ఏ ఈ శ్రీనివాసులు, కామేపల్లి, ఖమ్మం సహకార బ్యాంక్ మేనేజర్లు ఎం రామస్వామి, ఉపేంద్రనాథ్ కొండాయిగూడెం, కామేపల్లి సొసైటీ సీఈవోలు దొడ్డ ముత్తయ్య, బి నాగయ్య, పండితాపురం నాగార్జున గ్రామీణ వికాస బ్యాంక్ మేనేజర్ పలువురు రైతులు ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.



# పాలాభిషేకం నిర్వహించిన బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

జర్నలిస్ట్ సూర్య న్యూస్ జూలై 20మహబూబాద్ జిల్లా బయ్యారం మండలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్యకు బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు పాలాభిషేకం నిర్వహించారు ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రికి రుణపడి ఉన్నామని బయ్యారం మండల రైతులు పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు ఫోటోకు పాలతో అభిషేకం చేసి స్వీట్లు పంచుకున్నారు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని మండల పార్టీ నాయకులు తెలియజేశారు.బయ్యారం పిఎసిఎస్ ఛైర్మెన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ చేసిన ప్రకటన మేరకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయలు పంట రుణమాఫీ చేస్తామన్న హామీ మేరకు ఈరోజు మొదటి విడత లక్ష రూపాయల పంట రుణాలు తీసుకున్న రైతు ఖాతాల్లో నిధులు జమ చేయబోతున్న సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక పార్టీ మన కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ ప్రతి అడుగు రైతుల సంక్షేమం కోసమే అని, ఇది ప్రజాపాలనలో మరో సంచలనం అని, ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్న ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వమే అని, దేశంలో ఏప్రభుత్వం చేయలేని సాహసం మన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని, రైతు రుణమాఫీ ఒక చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు ప్రతికాంగ్రెస్ కార్యకర్త సగర్వంగా సంబురం చెయాల్సిన అవసరం ఉందనిసందర్భంహస్తంబంధువులంతా అన్నదాతబాంధవులై జరపాల్సి నపండ ౹గరైతురుణ మాఫీపథకం, నేడుసోనియమ్మ దీవెనవల్ల ఈరోజు తెలంగాణ రాష్ట్రరైతాం గంపండగ చేసుకుంటుం ది అని తెలియజేసి గౌరవ రాహుల్ గాంధీ కి తెలంగాణంా్రష్టముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే ఉపముఖ్యమంత్రివర్యులు బట్టివిక్రమార్క కు రాష్ట వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వర్ రావ్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఇల్లందు నియోజకవర్గం కోరం కనకయ్య కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్,బయ్యారం ఎంపీటీసీలు తిరుమల శైలజ రెడ్డి, తమ్మిశెట్టి కుమారి,రాసమల్ల నాగేశ్వర్రావ్, తిరుమల ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలు తగిర నిర్మల రెడ్డి,వెంకటపతి,చెరుకు పల్లి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా రవి నాయక్,కోడి శ్రీనివాస్, పగడాల శ్రీనివాస్, పోతుగంటి సుమన్,మూడు వీరన్న,పార్వతి, మండా నాగరాజు,సాయి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు





## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### సబ్ ఇన్స్పెక్టర్ బి. సాయికుమార్




కామేపల్లి జన సముద్రం జులై19: మండలంలోఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన మండలంలోని ప్రజలు అత్యవసరమైన ఇంట్లో నుంచి బయటికి రావాలని కామేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్ గారు మీటర్ల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో ,వాగులు,వంకలు ,చెరువులు పొంగి ఉదృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది..కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి..సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దు..పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నాము..వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి పోలీస్ శాఖ తరపున 24/7 అందుబాటులో ఉంటాం..ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు..ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజల సహకరించాలి..ఇట్లు .సాయి కుమార్ సబ్ – ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కామేపల్లి పోలీస్ స్టేషన్ 8712659144



## బారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### -మధిర రూరల్ ఎస్సై లక్ష్మీభార్గవి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జులై 19,ప్రస్తుతం కొనసాగుతున్న తుఫాను కారణంగా వరద ముంపుకు గురైయ్యే ప్రాంతాలను గుర్తించే పనిలో మండల అధికారులు నిమగ్నమై ఉన్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా మండల పరిధిలోని చిలుకూరు గ్రామం వద్ద కట్టలేరు నది ప్రవాహ పరిస్థితిని మధిర రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ భార్గవి ఈరోజు ఉదయం పరిశీలించారు. సందర్భంగా గ్రామంలోని రైతులు, పశువుల కాపరులతో సమావేశమై ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, రావిరాల సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఎంపీ చామల కిరణ్ రెడ్డికి కేంద్రీయ విద్యాలయం సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం

జనసముద్ర యాదాద్రి భువనగిరి ప్రతినిధి:కేంద్రీయ విద్యాలయం వద్ద సర్వీస్ రోడ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతనక్ ప్రమోద్ కుమార్ గారి ఆధ్వర్యంలో భువనగిరి ఎం పి ఛామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి కలెక్టరేట్ వద్ద మెమొరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి స్టాన్లీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## వడపర్తిలో నీటి సమస్యతో బావి పూడికతీత పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి

జన సముద్రం యాదాద్రి భువనగిరి ప్రతినిధి:యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడపర్తి గ్రామంలో నీటి సమస్య తలెత్తడంతో గ్రామ మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో శుక్రవారం రోజునగ్రామంలోని ప్రజలకు నీటి సమస్య ఏర్పడడంతో ఇట్టి విషయాన్ని గ్రామస్తులు గ్రామ మాజీ సర్పంచ్ దృష్టికి తీసుకు వెళ్లడంతో స్పందించిన మాజీ సర్పంచ్ స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడడం జరిగింది. వెంటనే గ్రామంలో నీటి సమస్య మరల తలెత్తకుండా ఉండాలని బావి పూడిక తీత పనులను ప్రారంభించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి , గ్రామ మాజీ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర మహేష్ , ముదుగుల ఆనంద్ , జూపల్లి సురేష్ , మెడబోయిన చింటూ , ఆంజనేయులు , శ్రీశైలం , తుమ్మల లక్ష్మణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# చలో ఢిల్లీని విజయవంతం చేయాలి

### కరపత్రం విడుదల చేసిన:పల్లగొర్ల మోదీరాందేవ్

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-వచ్చే నెల ఆగస్టు 5,6న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భువనగిరిలోని కాలేజీలు హాస్టల్స్ విజిట్ చేసి అనంతరం ఉమెన్స్ కాలేజ్ వద్ద విద్యార్థులతో కలిసి కరపత్రం ఆవిష్కరణ చేసి అభివాదం చేశారు.బిసి విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో పార్లమెంటు ముట్టడి జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి లక్షలాదిమందిగా తరలిరావాలని చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే ఎస్సీ,ఎస్టీ,బీసీ బీసీ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో బీసీ ప్రత్యేక మంత్రుత్వ శాఖ ఏర్పాటు చేయాలని జనాభా గణనలో బీసీ కుల గణన చేయాలని దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని గవర్నమెంట్ సంస్థలో ప్రైవేటీకరణ నిషేధించాలని బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలని బడ్జెట్లో బీసీలకు 5లక్షల కోట్లు కేటాయించాలని బీసీలంట్లే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగనే చూస్తున్నాయి.ఈ ప్రభుత్వాలు దేశ గవర్నమెంట్ ఉద్యోగాలలో బీసీలు 7 శాతం గిట్ల లేకపోవడం సిగ్గుచేటు రాజకీయంగా 12 శాతం దాటలేదు బీసీలు రాష్ట్ర ప్రభుత్వం ఏమో బీసీలకు స్థానిక సంస్థల 42% రిజర్వేషన్ అని చెప్పి దాన్ని అమలు



చేయకుండా జాప్యం చేస్తున్నారు బీసీల కోసం ఢిల్లీలో ధర్నా చేస్తాం బీసీ బిల్లుకు మద్దతు అని చెప్పి ఇంతవరకు దాని ఊసే లేదు బీసీ బిల్లుకు మద్దతు తెలపకపోతే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు వట్టెం మధు,చిన్నం సాగర్,పబ్బాల ఎలీషా,మనీషా రెడ్డి,శాలిని నాయక్,మాధురి, సంగీత,మౌనిక గౌడ్,వసుందరి,ప్రత్యూష,మానస,సునీత తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ తో రైతు కళ్ళల్లో ఆనందం.

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎర్రోళ్ల చైతన్య.

జనసముద్రం న్యూస్,హుస్నాబాద్ 19: రుణమాఫీ రాష్ట్ర,దేశ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం.ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి సిఎం రేవంత్ రెడ్డి మాత్రమే దక్కుతుందిమాట ఇచ్చామంటే నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ.గతంలో వైఎస్ఆర్,ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏకకాలంలో రుణమాఫీ.పంద్రాగస్టు వరకు 2 లక్షల పూర్తి రుణమాఫీ చేసి తీరుతాం.హుస్నాబాద్ రైతుల,కాంగ్రెస్ పార్టీ పక్షాన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,సిఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు.రుణమాఫీ ప్రారంభం కాగానే చిరుజల్లులతో దీవించిన వరుణుడు.వదంతులు ప్రతిపక్షాల కుట్ర,రుణమాఫీ అర్హులైన అందరికీ చేస్తాం.వ్యవసాయం దండుగా అన్న నానుడు నుంచి వ్యవసాయం చేసే రైతు బాగుపడాలని ఆలోచించే ఒకే ఒక్క పార్టీ కాంగ్రెస్ అని,రైతుల కళ్ళల్లో ఆనందమే తమ ప్రభుత్వ లక్ష్యమని హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల చైతన్య అన్నారు.రైతులకు రుణమాఫీ లక్ష లోపు ఉన్న రైతుల రుణాలను రుణమాఫీ కోసం ప్రభుత్వం 7 వేల కోట్లను రైతుల అకౌంట్లో జమ చేసిందని తెలిపారు.అనంతరం రైతులకు శుభాకాంక్షలు తెలిపారు,రాబోయే రోజుల్లో రైతు ప్రభుత్వం మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తుందని అన్నారు.దేశ,రాష్ట్ర చరిత్రలో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఏకకాలంలో 31 వేల కోట్ల రుణాలను మాఫీ.చేస్తున్నామని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇప్పుడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒకేసారి రుణమాఫీ జరుగుతుంది అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తప్ప ఏ ప్రభుత్వాలూ ఇలాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకోలేదని అన్నారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గం రైతుల పక్షాన, కాంగ్రెస్ పార్టీ నాయకుల పక్షాన ,సోనియా గాంధీ,రాహుల్ గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వాలు రైతులకు కన్నీళ్లు మిగిల్చగా రుణమాఫీ పేరుతో కాలయాపన చేసి పూర్తిగా రుణమాఫీ చేయకుండా బ్యాంకుల చుట్టూ తిప్పించుకున్నారని కానీ




రేవంత్ రెడ్డి సర్కార్ రాగానే చెప్పిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నారని,రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి ఆగస్టు 15 లోపు పూర్తిగా రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నమని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అందరికీ చేస్తామని అన్నారు.గత ప్రభుత్వాలు 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసిన అవన్నింటినీ అధిగమించి 7 నెలల్లో రైతులకు ఇచ్చిన మాట తప్పవద్దనే ఉద్దేశం కొద్దీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ ఇటు రైతుల సంక్షేమాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ చూస్తుందని అన్నారు.ఇప్పటికే ఆరు గ్యారంటీల ద్వారా ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నామని రుణమాఫీ ద్వారా ప్రజలకు మరింత చేరువవుతామని వారు అన్నారు.లక్ష వరకు ఉన్న రుణమాఫీ రైతుల అకౌంట్లో డబ్బులను ప్రభుత్వం వేశారు,రెండవ విడుతలో లక్ష 50 వేల ఉన్న వరకు రుణాలను ఈ నెలాఖరు వరకు మాఫీ చేస్తామని,పంద్రాగస్టు వరకు రెండు లక్షల వరకు ఉన్న రైతుల రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని చెప్పారు.రుణమాఫీకి సంబంధించి ఏదైనా సమస్యలు ఉంటే సంబంధిత బ్యాంకు వెళ్లి అక్కడ తమ యొక్క సమస్యను పరిష్కారం చేసుకొనటానికి నోడల్ ఆఫీసర్ ఉంటాడని అక్కడ తమ యొక్క సమస్యను తీర్చుకోవాలని సూచించారు.రుణమాఫీ విషయంలో రైతులు ఏలాంటి ఆందోళన చెందవద్దని అర్హులైన అందరికీ రుణమాఫీ వర్తిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీనివాస్ నాయక్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తరుణ్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నీళ్ల తండా(గుర్రాల దండి)తాజా మాజీ గ్రామ సర్పంచ్ నునావత్ శ్రీనివాస్ నాయక్ అకాల మరణం చెందడంతో వారి కుటుంబానికి అంబటి తరుణ్ రెడ్డి (బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు) 5000/- రూపాలు ఆర్థిక సాయం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ధరావత్ రాజు నాయక్(జిల్లా ప్రధాన కార్యదర్శి-బిజెపి ఎస్టి మోర్చా), బానోత్ బిచ్చా నాయక్(బిజెపి ఎస్టి మోర్చా జిల్లా కోశాధికారి),బర్మావత్ శీను నాయక్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పైళ్ల పరామర్శ

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:



జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నీళ్ల తండా(గుర్రాల దండి) మాజీ గ్రామ సర్పంచ్ నునావత్ శ్రీనివాస్ నాయక్ ప్రమాదవశాత్తు మృతి చెందడంతో అయన మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భువనగిరి మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి.వారితో పాటు మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,మాజీ మండల రైతు బంధు కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్,చింతల సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులు ఉన్నారు.



## కరెంట్ షాక్ తో బర్రెలను కోల్పోయిన పేద రైతును ఆదుకోవాలి

### పీసీసీ ప్రధాన కార్యదర్శి

### పోత్నక్ ప్రమోద్ కుమార్లిళీ

లీభువనగిరి టోన్ జన సముద్రం:ıళీళీవిద్యుత్ షాక్ వల్ల మూడు బర్రెలు మృతి చెందడంతో తీవ్రంగా నష్టపోయిన పేద రైతు కట్ల యాదగిరి గారిని ఆదుకోవాలని అధికారులు ప్రజాప్రతినిధులతో మాట్లాడి వారికి న్యాయం జరిగే విధంగా చూస్తామని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారు అన్నారు ఈరోజు బోనగిరి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ బాహర్ పేట సమీపంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల చనిపోయిన బర్రెలను సంఘటన జరిగిన ప్రాంతంలో రైతు కట్ల యాదగిరి తో కలిసి పరిశీలించి రైతును పరామర్శించడం జరిగిందిఎవరెవరు ఆయన పేరు ఈ కార్యక్రమంలో బర్ల యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన వ్యక్తి పెన్షన్ తొలగించి, 7 నెలలు పొందిన పెన్షన్ ను గ్రామ, మండల అధికారుల ద్వారానే రికవరీ చేయించిన స.హా.చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ



జనసముద్రం : జూలై 19 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) చనిపోయిన వ్యక్తికి 7 నెలలుగా బ్రతికి ఉన్నట్టుగా పెన్షన్ ఇవ్వడం పెద్దపల్లి జిల్లా,మండలంలో చర్చనీయాంశంగా మారింది. తనదైన శైలిలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా , ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అధికారుల అవినీతిని , అలసత్వాన్ని , నిర్లక్ష్యాన్ని , ప్రజా ప్రతినిధుల మోసాలను , అవినీతిని దౌర్జన్యాన్ని ప్రశ్నిస్తు , సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తు , చట్టాల ఉల్లంఘనలు, హక్కుల ఉల్లంఘనలు జరిగినప్పుడు పోరాట పటిమను చూపిస్తున్న పెద్దపల్లి జిల్లాకు చెందిన స.హా. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ తాను సోషల్ వర్కర్ గా సామాజిక బాధ్యతగా తన నివాస గ్రామమైన పెద్దపల్లి మండలంలోని రాఘవపూర్ లో చనిపోయిన వ్యక్తికి పెన్షన్ ఇవ్వడాన్ని వెలుగులోకి తీసుకొచ్చారు. రాఘవపూర్ గ్రామంలో 3వ వార్డులో నివాసం ఉంటున్న డొంకెన సుధీర్ వయసు 16 వికలాంగుడు తండ్రి సత్యనారాయణ డొంకెన సుధీర్ వికలాంగుడు పెన్షన్ ఐడి కేఎన్ పిడిఆర్36297 , ఎస్ కె ఎస్ . ఐడి. కెఏ0024618000 గా పెన్షన్ పొందుతున్న వ్యక్తి తేదీ : 6 అక్టోబర్ 2023 న రాఘవపూర్ గ్రామంలో వారి ఇంట్లో మరణించారు ఇతను మరణించిన నెల అక్టోబర్ 2023 నుంచి ఏప్రిల్ 2024 వరకు 7 నెలలుగా చనిపోయిన వ్యక్తి బ్రతికి ఉన్నట్టుగా పెన్షన్ పొందాడు. అట్టి వ్యక్తి పెన్షన్ ను నిలిపివేయలని బొబ్బిలి సత్యనారాయణ చేసిన ఫిర్యాదు పై సమగ్ర విచారణ చేపట్టి మొత్తం పెన్షన్ ను పొందిన వారి నుండి ప్రభుత్వానికి చెల్లించేలా రికవరీ చేయించాలి. ఇట్టి తప్పిదంపై గ్రామ , మండల అధికారులపై క్రమశిక్షణ , సస్పెండ్ వంటి తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పథకం , ప్రభుత్వ ధనం వృధా దుర్వినియోగం కాకుండా చేయాలని 1 జూలై 2024 సోమవారం రోజు బొబ్బిలి సత్యనారాయణ పెద్దపల్లి జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష కి ప్రత్యక్షంగా కలిసి వివరాలను తెలుపుతూ ఫిర్యాదు దరఖాస్తును ఇచ్చారు. ఇట్టి ఫిర్యాదు పై విచారణ చేపట్టిన సంబంధిత శాఖ అధికారులు బొబ్బిలి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు పై కొన్ని రోజులలోనే రాఘవపూర్ గ్రామ స్థాయి పంచాయతీ కార్యదర్శి , మండల స్థాయిలో ఎంపీడీవో పెన్షన్ ను తొలగించి , పెన్షన్ పొందిన వారి నుండి 28,112 (ఇరవై ఎనిమిది వేల ఒక వంద పన్నెండు ) రూపాయలు రికవరీ చేసి ప్రభుత్వా ఖాతాలో జమ చేశారు. ఈ సందర్భంగా బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ రాఘవపూర్ గ్రామంలో జరిగిన పెన్షన్ తొలగింపు రికవరీపై పెద్దపల్లి జిల్లా కు సంబంధిత గ్రామ , మండల శాఖ అధికారులపై శాఖపరమైన , చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవాలని ఫిర్యాదు చేసే సమయంలో తెలిపానని ఒక ప్రకటనలో తెలిపారు.




## స్కూల్ బస్సుకు తప్పిన పెను ప్రమాదం

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం దుప్పల్లి గ్రామంలో స్కూల్ బస్సుకు తప్పిన పెను ప్రమాదం.జిల్లాలోని మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో గల ప్రైవేట్ స్కూల్ వ్యాన్ ( సెయింట్ ఆన్స్ పాఠశాల స్కూల్ వ్యాన్) దుప్పెల్లి గ్రామానికి వచ్చి వెళ్తున్న క్రమంలో ప్రమాదవషాత్తూ స్టీరింగ్ రాడ్ విరిగి రహదారి పక్కకు స్కూల్ వ్యాన్ ఒరిగింది.ఘటనలో వ్యాన్ లో ఉన్న స్కూల్ పిల్లలకు ఎవరికీ ఎలాంటి ప్రమాదం కాలేదు.దీనితో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.పాఠశాల బస్సులు,వ్యాన్ ల ఫిట్ నెస్ పై జిల్లా రవాణా శాఖ అధికారులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.



## ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులకు రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి

### -రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరిన టీయుడబ్ల్యూజే (ఐజేయు)

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్:ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులందరికీ ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని టీయుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కోరారు. శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో జరిగిన ఫామ్ ఆయిల్ రైతుల సభకు హాజరైన మంత్రికి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలందరికీ ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించిందని తెలిపారు. ప్రస్తుతం డిస్ట్రిక్ట్ అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల సర్వీసులో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారని, స్టేట్ అక్రిడిటేషన్ కలిగిన జర్నలిస్టులకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచితంగా, ఇతర జిల్లాలో ప్రయాణించేందుకు 1/3వ వంతు చార్జీలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అలాగే అక్రిడేషన్ కార్డులు గల జర్నలిస్టులందరికీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు బాలె శివప్రసాద్, సోన్నాయి టెంకం చంద్రమౌళి, రావి కోటేశ్వర్లు, ఆర్ మృత్యుంజయం, గుడ్ల శ్రీనివాస్, అనంతరెడ్డి, శ్రీమంతుల కొండల్, రావి మధుకర్, వీరగోని రమేష్, మేకల మల్లేష్, సదానందం, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అకాల వర్షం ఆసుపత్రి వచ్చు రోగులకు గొడుగులు పంపిణీ చేసిన. రెడ్ క్రాస్ చైర్మన్ బివి కృష్ణారెడ్డి

జన సముద్రంలో ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 19ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులకు, ఆర్ఆర్ పేట లోని రోడ్డుపై వెళ్లే పాదచారులకు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి గొడుగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజుల నుంచి వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయని, గొడుగులు లేకుండా ఆసుపత్రికి వచ్చే రోగులకు, రోడ్డుపై వెళ్లే పాదచారులకు గొడుగులు పంపిణీ చేయాలనే ఉద్దేశంతో, దాత ఏలూరు వైభవ్ జువెలరీస్ అధినేత గ్రంధి అమరేంద్ర సహకారంతో 30 మందికి గొడుగులు పంపిణీ చేశామని కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి కేబి సీతారాం, డాక్టర్ ఆర్ ఎస్ ఆర్ కే వరప్రసాదరావు, డాక్టర్ జి.స్పందన, ఏ.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మేమున్నాం... ఆదుకుంటాం.. వరద బాధితులకు కలెక్టర్ భరోసా

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 19ప్రజలు అందరూ వరద సహాయక కేంద్రాలకు రండి..- బాధితులకు కలెక్టర్ విజ్ఞప్తి: పెద్దవాగు వరద ముంపునకు గురైనా ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం అల్లూరినగర్ వాసులను పరామర్శించి భరోసాను నింపిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎస్పీ కొమ్మి. ప్రతాప్ శివ కిషోర్. ప్రజలను ముఖ్యంగా గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులను అత్యవసరంగా వరద సహాయ కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్. వరద సహాయక కేంద్రాలలో బాధితులకు భోజన, వసతి సదుపాయాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



## జూలకంటి, కొమెర ఆదేశాల మేరకు గాయపడిన టీడీపీ కార్యకర్త ను పరామర్శించిన కార్యకర్తలు

జనసముద్రంన్యూస్, జూలై 19, పల్నాడు జిల్లా, మాచర్ల .శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మరియు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు ఆదేశాల మేరకు పదో వార్డు 63వ బూత్ కు చెందిన పత్తిపాటి నాగేంద్ర ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మట్ట మంగమ్మ, అమర్, షేక్ సైదా, చల్లా హనుమంతు, దాచేపల్లి సైదులు, చల్లా వెంకటేశ్వర్లు పాల్గొన్నట్లు 63వ బూత్ ఇంచార్జ్ ఎస్కే జానీ భాష తెలియజేశారు.

# మన రక్తదానం మరొకరి ప్రాణదానం

### -రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ మరియు రక్త బంధం ట్రస్టు ఆధ్వర్యంలో రక్తదానం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జులై 19 జన సముద్రం న్యూస్అనంతపూర్ జిల్లా అనంతపూర్ పట్టణంలోఅనంతపూర్ ప్రైవేట్ హాస్పిటల్ లో అత్యవసరం సమయంలో హుస్సేన్ పీరా అనే వారికి డెంగ్యూ జ్వరం వలన ప్లేట్లెట్స్ పూర్తిగా తగ్గిపోవడంతో అర్ధరాత్రి 12 గంటలకు అత్యవసరంగా ప్లేట్లెట్స్ కావాలని ఫోన్ ద్వారా రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ మరియు రక్త బంధం ట్రస్టు వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ కు తెలిసిన వెంటనే సత్యసాయి జిల్లా ధర్మవరం నుంచి అనంతపూర్ దీప బ్లడ్ బ్యాంక్ వెళ్లి ప్లేట్లెట్స్ ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు దాదాపు 24 సార్లు రక్తం 24 సారీ ప్లేట్లెట్స్ మొత్తం 48 సార్లు రక్తదానం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమం ద్వారా హుస్సేన్ పీరా కుటుంబ సభ్యులు కన్నా వెంకటేష్ కే కృతజ్ఞతలు తెలుపడం జరిగింది అలాగే బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు కన్న వెంకటేష్ నీ అభినందించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ మరియు రక్త బంధం ట్రస్ట్ సభ్యులు రామంజి సదానంద హరి శేషాద్రి తదితరులు పాల్గొనడం జరిగిందిఅనంతపురం పట్టణంలో వినాయక నగర్ చెందిన రమేష్ ఇటీవల కాలంలో అనారోగ్యం బాగా లేక మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ మరియు రక్త బంధం ట్రస్టు టీం సభ్యులు కి తెలిసిన వెంటనే దాతల సహకారంతో 20 కేజీల బియ్యం ప్యాకెట్ తో పాటు ఒక నెల కి సరిపడే సరుకులు వాటి కుటుంబ సభ్యులకి మృతుడు వారి అమ్మకి శ్రీలత గారికి ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ మరియు రక్త బంధం ట్రస్టు టీం సభ్యులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుతం రమేష్ గారి వారి తల్లి శ్రీలత గారికి కుటుంబ సభ్యుల తోడు ఎవరు లేరు ఇలా జరగడం చాలా బాధాకరం రజిని హెల్పింగ్ హాండ్స్ ట్రస్టు ద్వారా గతంలో 7000 రూపాయలు ఇవ్వడం జరిగింది ప్రస్తుతం ఒంటరి మహిళ కాబట్టి ఒక నెలకు సరిపడినంత సరుకులు ఇవ్వడం జరిగింది భవిష్యత్తులో ఆమెకు అవసరమైన సహకారాలు అందిస్తామని ఈ యొక్క కార్యక్రమం ద్వారా తెలియజేస్తున్నాము ఈ యొక్క కార్యక్రమంలో రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ మరియు రక్త సంబంధం ట్రైన్ ట్రస్ట్ సభ్యులు చంద్రశేఖర్ సదానంద కుమార్ నజీర్ తదితరులు పాల్గొన్నారు



# సర్వాంగ సుందరంగా మెగా సరోవర్ ప్రాజెక్ట్

19-07-2023: జనసముద్రం న్యూస్ విజయవాడ ప్రతినిధి ఎన్టీఆర్ జిల్లా విజయవాడవిజయవాడ నగరంలో అగ్రగామి నిర్మాణంగొల్లపూడి - హైదరాబాద్ మార్గంలో రెసిడెన్షియల్ కాంప్లెక్స్1062 చదరపు అడుగుల నుంచి 1800 వరకు 2, 3 బీహెచ్ కే ఫ్లాట్స్ వాస్తుకు అనుగుణంగా నిర్మాణం.... తూర్పు, ఉత్తర, పశ్చిమ దిక్కుల్లో అందుబాటులోకొత్త ప్రభుత్వం వచ్చింది..మిడిల్ క్లాస్ వారి ఆశలను నిజం చేసేందుకు మెగా హోం నడుం బిగించింది. రాజధానికి అతి చేరువలో విజయవాడ గొల్లపూడి సమీపంలో కొత్త వెంచర్ సిద్ధం చేసింది. ఆంధ్ర రాజధాని అమరావతి కి అతి చేరువులో అందుబాటు ధరల్లో సరికొత్తగా నిర్మాణం చేపట్టారు. తెలుగు రాష్ట్రాలలో సుప్రసిద్ధ నిర్మాణ రంగ సంస్థ మెగా హోమ్ తమ రెండో ప్రాజెక్ట్ మెగా సరోవర్ సర్వసిద్ధమైంది. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వాణిజ్య నగరం విజయవాడ శివార్లలోని గొల్లపూడిలో ప్రారంభించింది. గొల్లపూడి- హైదరాబాద్ మార్గంలో జైన్ కాలనీ లో ఈ బహుళ అంతస్తుల భవంతి తుది మెరుగులు దిద్దుకుంటూ వినియోగదారులకు ఆహ్లాదకరమైన అనుభూతులను అందించటానికి సిద్ధమైంది. ఏడు అంతస్తులలో నిర్మితమైన మెగా సరోవర్ అపార్ట్మెంట్ గేటెడ్ కమ్యూనిటీలో అధిక శాతం ఫ్లాట్ లు తూర్పు, ఉత్తర దిశలలో ఉంటే , కొన్ని ఫ్లాట్ లు మాత్రం పశ్చిమ దిశలో వున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని రెరా కింద నమోదుచేయబడిన మెగా సరోవర్ ప్రాజెక్ట్ అక్టోబర్ 2024 నాటికి ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుంది. మెగా సరోవర్ ప్రాజెక్ట్ లో 2 బి హెచ్ కె మరియు 3 బి హెచ్ కె ఇండివిడ్యువల్ ఫ్లాట్ సైజు లు 1062 చదరపు అడుగుల నుంచి 1980 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంటాయి. అభివృద్ధి చెందుతున్న విజయవాడ రియాల్టీ రంగం లో అగ్రగామిగా నిలవాలనే కంపెనీ లక్ష్యంను ఈ ప్రాజెక్ట్ ప్రతిబింబిస్తుంది. రాజధాని ప్రాంతంలో పెట్టుబడికి రెట్టింపు విలువ విజయవాడ - హైదరాబాద్ హైవేలో గొల్లపూడి లోని జైన్ దేవాలయం సమీపంలో వున్న మెగా సరోవర్ ప్రాజెక్ట్ విజయవాడలో ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా నిలుస్తోంది. సౌకర్యం, విలాసంల




సమ్మేళనంగా నిర్మితమైన ఈ ప్రాజెక్ట్ ఇంటర్నేషనల్ స్కూల్స్ హాస్పిటల్స్, సూపర్ మార్కెట్స్ సమీపంలో వుంది. త్వరలోనే దీనికి దగ్గరలో కలక్టరేట్ రానుండటం తో తమ నగదుకు తగిన విలువ కోరుకునే వినియోగదారులకు సైతం అనుకూలంగా ఉంటుంది. జైన్ కాలనీ లో ఉన్న మెగా సరోవర్ అపార్ట్మెంట్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ ను అధునాతన సాంకేతికతో తీర్చిదిద్దారు. 24 గంటలు నీటి సరఫరా , సీసీటీవీ , సెక్యూరిటీ , జిమ్, స్విమ్మింగ్ పూల్ , బ్యాంక్విట్ హాల్ వంటి సదుపాయాలు వున్నాయి. బుకింగ్స్ ఇలా.. ఆహ్లాదకరమైన వాతావరణం , తగినంత ఓపెన్ స్పేస్ కలిగిన మెగా సరోవర్ నివాసితులకు మెరుగైన జీవన అనుభవాలను అందించనుంది. అతి కొద్ది ఫ్లాట్ లు మాత్రమే మిగిలివున్న మెగా సరోవర్ ప్రాజెక్ట్ లో ఫ్లాట్ కావాలనుకునే వారు 93814 71850 , 94905 44444 కు కాల్ చేసి బుక్ చేసుకోవచ్చు. చదరపు అడుగు 4900 రూపాయల ప్రారంభ ధరలో లభిస్తుంది. ఇంకెందుకు ఆలస్యం.. ఇప్పుడే కాల్ చేసి.. వెంచర్ ను పరిశీలించి.. బుక్ చేసుకోవచ్చు.

## అవినీతికి కేరాఫ్ అడ్రస్ ఆర్జెడి రాఘవరెడ్డి

### -రైల్వే కోడూర్ హెచ్ఎంఎం హైస్కూల్ 10 పోస్టులకు.. కోటి రూపాయలు లంచం తీసుకున్న ఆర్జేడి రాఘవరెడ్డి...? మీడియేటర్ రిటైర్డ్ స్కూల్ పిటి మాస్టర్

### -ఎలక్షన్ కోడ్ ఉండగా..! జాయినింగ్ ఆర్డర్స్ మీద సంతకాలు పెట్టి వెళ్లడం...

### -వైకాప పాలనలో ఇష్టారాజ్యంగా అక్రమాలకు పాల్పడిన ఆర్జెడి రాఘవరెడ్డి...

### -చర్యలు తీసుకోవాలని డాక్టర్ ఎమ్మార్ ప్రసన్నకుమార్ గారికి వినతి పత్రం అందజేసిన గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జులై 19 జన సముద్రం న్యూస్ఉమ్మడి కడప జిల్లా విద్యా వ్యవస్థ సంబంధించిన ఆర్జెడి రాఘవరెడ్డి గత వైకాపాలనలో ఇష్టారాజ్యంగా అక్రమాలకు పాల్పడిన, అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా మారిన ఆర్జెడి రాఘవరెడ్డి పై చర్యలు తీసుకోవాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు కడప ఆర్జెడి కార్యాలయంలో పూర్వ కడప జిల్లా విద్యాశాఖ అధికారి వై. రాఘవరెడ్డి పై వచ్చిన ఆరోపణలపై విచారణ అధికారి మరియు డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్, ఏ. పి., డాక్టర్ ఎం ఆర్ ప్రసన్న కుమార్ గారికి వినతి పత్రం అందజేసిన గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్ ఈ సందర్భంగా గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్ మాట్లాడుతూ కడప జిల్లాలో గతంలో డీఈఓ గా పనిచేసిన రాఘవరెడ్డి అడ్డు అదుపు లేకుండా బరితెగించి అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు వైయస్సార్సీపి ప్రభుత్వంలో రాఘవరెడ్డి వైసిపి కార్యకర్తగా పనిచేశారని గుర్తు



చేశారు ఉపాధ్యాయులను కులం పేరుతో, ఒరేయ్, వాడు, అది లాంటి అసభ్య పదాలు వాడుతూ ఆత్మగౌరవాన్ని దెబ్బతినేలా వ్యవహరించారని తెలిపారు రాఘవరెడ్డి డీఈఓ గా ఉన్నప్పుడు గత ఎస్ఎస్ఏ ఏపీసీ ప్రభాకర్ రెడ్డి ఇద్దరూ కలిసి డేటా ఎంట్రీ ఆపరేటర్స్ గా, డిస్టిక్ అకౌంటెంట్గా ఉన్నవారికి ఒక్కొక్కరి దగ్గర 3 నుంచి 5 లక్షలు డబ్బులు తీసుకొని మండల్ లెవెల్ అకౌంటెన్సుగా పోస్టింగ్ వచ్చారని తెలిపారు అలాగే జిల్లాలో ఉన్న భవిత సెంటర్స్ ఐ.ఈ.ఆర్.పి పోస్టింగ్ నియమ కాలంలో లక్షల అవినీతి జరిగిందని, కేజీబీవీ లలో పోస్టుల నియామకాలలో ఇస్టారాజ్యంగా డబ్బులు తీసుకొని పోస్టింగ్స్ వేశారని ఇవే కాకుండా నాడు నేడు పనుల్లో భారీ అవినీతి జరిగిందని వీటన్నిటిపై రాఘవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి లపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి పవన్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు దయచేసి ఆర్జెడి రాఘవరెడ్డి పై విద్యాశాఖ మంత్రి అయిన నారా లోకేష్ గారికి మరియు ఆంధ్ర ప్రదేశ్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గారికి ఉమ్మడి కడప జిల్లా కలెక్టర్ గారికి తెలియజేయడం ఏమనగా విద్య వ్యవస్థనే భ్రస్టు పట్టించిన ఏకైక వ్యక్తి ఈ ఆర్ జె డి రాఘవరెడ్డి ఇతని మీద సిబిఐ ఎంక్వైరీ వేయాలని రైల్వే కోడూర్ నిరుద్యోగులు కోరుతున్నారు...

## ఢిల్లీ నుండి వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగు సూచనలు చేస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 19న్యూఢిల్లీ/ఏలూరు: జూలై 19 వివిధ సమీక్షా సమావేశాలలో తీరికలేకుండా ఉన్నప్పటికీ కూడా డిల్లీ నుండి ఏలూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ పుట్టా మహేష్ కుమార్ గారు జిల్లాలో వరద పరిస్తితిపై ఎప్పటికప్పుడు కలెక్టర్ ఎస్పీ ను సమన్వయం చేసుకుంటూ, స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే, తదితర ప్రజా ప్రతినిధులకు తగు సూచనలు చేస్తున్నారు ఎర్రకాలువ జలాశయ నీటి మట్టాన్ని అంచనా వేసుకుంటూ ప్రజాప్రతినిధులను, అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయం.





## ప్రైవేటు ట్రావెల్ బస్సు బోల్తా - ఒకరి మృతి

జనసముద్రంన్యూస్, జులై 19, పల్నాడు జిల్లా, విజయపురి సౌత్.విజయపురిసౌత్ ఏస్ టర్నింగ్ వద్ద ఓ ప్రేవేటు ట్రావెల్ బస్ శుక్రవారం తెల్లవారుజామున అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదం లో ఒకరు చని పోయినట్టు సమాచారం .ఈ ప్రమాదానికి కారణం బస్ డ్రైవర్ నిద్రమత్తే నని తెలుస్తోంది.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శనివారం20,జూలై,2024

# జిల్లాలో విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు. డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్



జనసంద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 19
వర్షాలు కాస్త తగ్గుముఖం పట్టడంతో జిల్లాలో అన్ని గ్రామాలలో విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టామని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. వేలేరుపాడు మండలంలో పలు వరద ప్రభావిత ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేసిన డీపీఓ గిరిజన ప్రాంతాలైన మేడేపల్లి, అల్లూరినగర్,కోయమాధవారం, రామవరం, వేలేరిపాడు తదితర ప్రాంతాలలో జరుగుతున్నా శానిటేషన్ కార్యక్రమాలను పరిశీలించారు. సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ వర్షాలు కారణంగా ప్రజలు సీజనల్ వ్యాధులకు గురికాకుండా 1450 త్రాగునీటి ట్యాంకులు శుభ్రపర్చి స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నామని అన్నారు. వర్షాలకు, వరదలకు మురుగు కాలువలలో నీరు బైటికి పోర్లకుండా గ్రామాలలో డ్రైనేజీలు శుభ్రపర్చమన్నారు. జిల్లాలో ఉన్న 14 వందల మంది క్లాప్ మిత్రాల సేవలు వినియోగిస్తూ గ్రామాలలో పరిసరాలు శుభ్రంగా ఉంచడం జరుగుతుందని, ప్రతి శుక్రవారం రోజు డ్రైడే కార్యక్రమాలలో భాగంగా శుభ్రపర్చిన మురుగు కాలువలలో మాలతీయాన్, ఎబ్బేట్ తదితర రసయనాలు పిచికారీ చేసి దోమల నివారణకు కృషి చేస్తున్నామని అన్నారు. స్థానిక ప్రజలతో మాట్లాడుతూ వర్షాలకు ప్రజలందరు కాచి చల్లార్చిన నీరు త్రాగాలని సూచించారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి షేక్ రాజవుల్లా, కార్యదర్శి శ్రీనివాస్ జివి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# మా నియోజకవర్గాని...అభివృద్ధి బాటలో నడిపించండి.. "సీఎం గారు"..



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
రిపోర్టర్ జూలై 19 జన సముద్రం న్యూస్:
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి రైల్వే కోడూర్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులు గురించి చర్చించడం జరిగినది ముఖ్యమంత్రి గారు చాలా సేపు ముక్కారూపానందరెడ్డి వారికి సమయం ఇచ్చి సానుకూలంగా విని రైల్వే కోడూరు నియోజకవర్గానికి అభివృద్ధికి నా పూర్తి సహకారం ఉంటుందని మాట ఇవ్వడం జరిగింది, ఆ మాట విన్న ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు. ఆనందముతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారికి సంతోషాన్ని మరియు ఇచ్చి న మాట తప్పని ముఖ్యమంత్రి అంటూ ప్రజలు సీనియర్ నాయకులు ఎన్డీఏ కూటమి అభ్యర్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు..

**రైల్వే కోడూరు లో జరగవలసిన అభివృద్ధి పనులు**

(1) రైల్వే కోడూరు ఆర్టీసీ బస్టాండ్
(2) గాలేరి నగిరి కాలవ
(3) ఆర్ అండ్ బి రోడ్ లు
(4) విలేజ్ రోడ్లు అభివృద్ధి
(5) అండర్ గ్రౌండ్ డ్రైనేజీ
(6) కోడూరు టు వెంకటగిరి రోడ్డు

మరియు ఐదు మండలాల సమస్యలను అభివృద్ధి పనులనుపూర్తిచేసేందుకుముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు సహకరిస్తారని తెలియజేశారు.. రైల్వే కోడూరు నియోజకవర్గానికి సరైన రాజకీయ నాయకుడు వచ్చాడు.. అంటూ ఎన్డీఏ కూటమి కార్యకర్తలు, అభిమానులు, ఆనందముతో జేజేలు పలుకుతున్నారు...

# వరద భాదితులను అండగా పోలవరం టీడీపీ ఇంచార్జ్ బోరాగం శ్రీనివాస్...



ఏలూరు జిల్లా, పోలవరం
జనసముద్రం న్యూస్ జులై 19(ప్రతినిధి)
గత రెండు రోజుల గుర్తున్న భారీ వర్షాలకు నిరాశ్రయులైన కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బోరగం శ్రీనివాస్ అండగా నిలిచారు. భారీ వర్షాలకు
పోలవరం నియోజకవర్గం వెలేరుపాడు మండలంలో పెద్దవాగు ప్రాజెక్ట్ వరద ఉధృతి కారణంగా ముంపు గురయిన గ్రామాల్లో నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు శుక్రవారం పర్యటించి బాధితులను పరామర్శించి వరద వల్ల నష్ట పోయిన కుటుంబలకు బియ్యం, నిత్యావసర సరుకులు గిన్నెలు పంపిణీ చేశారు.
అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు తో జిల్లా కలెక్టర్ నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో ఆయన పాల్గొని వరద బాధితులు సమస్యలను అధికారులకు తెలిపారు.
అనంతరంకమ్మరిగూడెం,అల్లూరినగర్,మేడేపల్లి,మాధవరం,రామవరం,గుల్లవాయి,ఒంటిబండ గ్రామాలు తిరిగి అక్కడి వరద పరిస్థితిని, ప్రజలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు..తుపాన్ కి భారీ వర్షాలు కులుస్తున్న కారణంగా పరిసర ప్రాంతాల్లో వాగులు ప్రాజెక్టులు పొంగిపొర్లుతున్నందున అక్కడ పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.
కూటమి నాయకులు ,కార్యకర్తలు వరద బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

# సొంత ఖర్చులుతో ఎమ్మెల్యే వరద బాధితులకు భోజనాలు పంపిణీ



ఏలూరు,జిల్లా పోలవరం నియోజకవర్గం,
జన సముద్రం న్యూస్ జులై 19 (ప్రతినిధి)
నియోజకవర్గంఏదైనాప్రజలశ్రేయస్సే భవితే ముఖ్యం
గత 3 రోజులు గా భారీ గా కురుస్తున్న వర్షానికి పెద్దవాగు ప్రాజెక్టు తెగి ముంపు కు గురైన గ్రామాలు – కమ్మరిగూడెం,అల్లూరినగరం,మేడేపల్లి,మాధవరం,రామవరం,గుల్లవాయి,ఒంటిబండ పలుగ్రామాలూ పోలవరం ఎమ్మెల్యే శ్రీ చిర్రి బాలరాజు గారు పరిశీలించారు.
పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సొంత ఖర్చుతో వరద ముంపుకు గురైన గ్రామాలకు భోజననాలు, త్రాగడానికి వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేశారు.
గవర్నమెంట్ మీకు ఎప్పుడు తోడుంటుంది.. తప్పకుండా నష్టపోయిన వారికీ సహాయం పొందేలా మా వంతు మేము కృషి చేస్తాము... అధైర్యా పడవద్దు.. మీకుఏఆపద వచ్చినా గవర్నమెంట్ తోడు ఉంటుంది... వ్యక్తిగతనగా నేను ఎప్పుడు మీకోసం ముందుంటాను రాబోయే రోజులో ఇటువంటి ప్రమాదం జరగ కుండా అధికారులు మేము మాట్లాడి,ఒక ప్రణాళిక ఏర్పార్చి, పర్మినెంట్ సొల్యూషన్ వచ్చే లాగా కృషి చేస్తాము అని చెప్పడం జరిగింది.

# వరద ప్రమాదం ముగిసే వరకు అధికారులు, సిబ్బంది అందరూ పూర్తి అప్రమత్తతతో ఉండాలి: జిల్లా కలెక్టర్ వెల్లడి

- **వరద ప్రాంతంలో రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమత్తులు నిర్వహించాలి**
- **ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి**
- **గర్భిణీలను ఆసుపత్రులకు, పిల్లలు, వృద్దులకు సహాయ కేంద్రాలకు తరలించాలి-జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**





జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జులై 19:
జిల్లాలో వరద ప్రమాదం ముగిసే వరకు అధికారులు, సిబ్బంది అందరూ పూర్తి అప్రమత్తతతో ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. జిల్లాలో వరద విపత్తును ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని వరద ప్రభావిత గ్రామాలలో జిల్లా ఎస్పీ, ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి, ఇతర జిల్లా అధికారులతోపర్యటించివరదపరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతర వరద అత్యవసర పరిస్థితిపై తీసుకోవలసిన చర్యలపై జంగారెడ్డిగూడెం ఆర్డీఓ కార్యాలయంలో జిల్లా అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వరద ప్రభావిత గ్రామాలలో సహాయక చర్యల నిమిత్తం రహదారి మార్గాలను యుద్ధప్రాతిపదికన మరమత్తులు చేయాలన్నారు. వరదల కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్థి నష్టాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జిల్లా యంత్రాంగంను ఆదేశించారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు, సిబ్బంది అందరూ వరద సమయంలో ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని 24 గ్రామాలు ప్రస్తుతం వరద ప్రభావానికి గురయ్యాయని, ఆయా గ్రామాలలోని ప్రజలను వరద సహాయ కేంద్రాలకు తరలించి భోజన, వసతి సదుపాయాలు కల్పించాలన్నారు. ముంపునకు గురైన గ్రామాలలోని గర్భిణీలను దగ్గరలోని ఆసుపత్రికి తరలించాలని, పిల్లలను, వృద్దులకు సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. అత్యవసర పరిస్థితికి అవసరమైన లైఫ్ బొట్లు, లైఫ్ జాకెట్లు, గజఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. వరద తీవ్రత ఉన్న ప్రతీ గ్రామంలోనూ స్థానిక వి ఆర్ ఓ, పంచాయతీ కార్యదర్శి, పోలీసు సిబ్బంది, ఫ్లడ్ ఆపరేషన్ లో పాల్గొనేందుకు ఆసక్తి గల చురుకుగా స్పందించే వ్యక్తులతో బృందంగా ఏర్పాటు చేసి, అత్యవసర సమయంలో వారి సేవలు వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వరద ప్రభావిత గ్రామాలలో త్రాగునీటి ఎటువంటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్ డబ్ల్యూ ఎస్అధికారులనుకలెక్టర్ఆదేశించారు.
అత్యవసరంగా 80 వేల వాటర్ ప్యాకెట్లను కుక్కునూరు, వేలేరుపాడు లలో సిద్ధంగా ఉంచాలని, ఆయా గ్రామాలకు వాటర్ ట్యాంకర్లను పంపాలని శుక్రవారం సాయంత్రంలోగా సరఫరాకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వరద సహాయ కేంద్రాల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. వరదల కారణంగా దెబ్బతిన్న ఇళ్ళు , పంటలు, తదితర నష్టాలపై అధికారులు నివేదికలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. వరద సమయంలో ప్రజలు సమాచారం తెలుసుకొనుటకు లేదా తమ సమస్యలను తెలియజేసేందుకు జిల్లా స్థాయిలో 24 గంటలూ పనిచేసే కమాండ్ కంట్రోల్ రూమ్ ను టోల్ ఫ్రీ ఫోన్ 1800 233 1077 తో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ విపత్తు నిర్వహణపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని జిల్లా అధికారి స్థాయి నుండి గ్రామంలోని చివరి స్థాయి సిబ్బంది వరకు అందించేందుకుగాను పటిష్టమైనసమాచారవ్యవస్థనుఏర్పాటుచేసుకోవాలన్నారు. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అయినవెంటనే సంబంధిత సిబ్బంది అధికారులువిపత్తునివారణ నిర్వహణను ప్రారంభించి ఎటువంటి ప్రాణ ఆస్థి నష్టాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. యూనిఫామ్ సిబ్బంది వరద అత్యవసర పరిస్థితిలోధైర్యంతో, వేగమైన స్పందనతో విపత్తు నిర్వహణ విధులు నిర్వర్తించాలన్నారు.
జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ఎద్దువాగు,పెద్దవాగు,ఎర్రకాల్వలుపొంగుతున్నాయని, వాటినుండి నీటి విడుదల స్థాయిలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి విడుదల సమాచారాన్ని ఇరిగేషన్ శాఖ అధికారులు కనీసం 12 గంటల ముందుగా తెలియజేయాలన్నారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుంటుందన్నారు. వరద సమయంలో అత్యవసర సేవల నిమిత్తం గ్రామస్థాయిలో వి ఆర్ ఓ, పంచాయతీ కార్యదర్శి, ఏ ఎన్ .ఎం., సచివాలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది బృందంగా ఏర్పాటుచేయడం జరిగిందని, వారు సమన్వయంతో ఆ గ్రామంలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఆసుపత్రులలో పాముకాటు చికిత్సకు అవసరమైన యాంటీ వీనం మందులు అందుబాటులో ఉంచాలన్నారు.
ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి ఎం. సూర్యతేజ మాట్లాడుతూ జిల్లా స్థాయి అధికారులందరూ వారి సిబ్బందికి కేటాయించిన విధులను దగ్గరుండి పర్యవేక్షించాలన్నారు. గిరిజన ప్రాంతాలలో వాగులు పొందుతుండడంతో కాజ్ వే ల వద్ద రాకపోకలు లేకుండా బారికేడ్లు ఏర్పాటుచేయాలన్నారు.
సమావేశంలో జంగారెడ్డిగూడెం ఆర్డీఓ కె. అద్దయ్య , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శర్మిష్ట, డిపి ఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్, పశు సంవర్ధక శాఖ జెడి నెహ్రూ బాబు, ఇరిగేషన్ ఎస్ ఈ ప్రకాష్, ఐ సి డి ఎస్ పీడీ పద్మావతి, ప్రభృతులు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాల్లోని గర్భిణీలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జులై 19
ఏలూరు జిల్లా/వేలేరుపాడు, .భారీ వర్షాలు, వరద మూలంగా వేలేరుపాడు మండలంలోని పలువురు నెలలు నిండిన గర్భిణీలను ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చేర్చడం జరుగుతుందని ఐసిడిఎస్ పిడి కె. పద్మావతి తెలిపారు. శుక్రవారం సునీత అనే గర్భిణీని, మరో 9 నెలలు నిండిన మరో గర్భిణీని అంబులెన్స్ ద్వారా వేలేరుపాడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి తరలించడం జరిగిందన్నారు. వారి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు సంబంధిత వైద్యులు పరీక్షిస్తున్నారన్నారు. మండలంలోని 12 నివాసిత ప్రాంతాల్లోని 31 మంది గర్భిణీలను, 27 మంది బాలింతలను గుర్తించడం జరిగిందన్నారు. వారికి అవసరమైన వైద్య సేవలును అందించడం జరుగుతుందన్నారు.

# అనుమతి లేని ప్రైవేట్ పాఠశాలలపై కఠిన చర్యలు...

## మండల విద్యాధికారి బి.రామమూర్తి



జనసముద్రం ప్రతినిధి,
పెద్దకడబూరు :
మండలంలోని ప్రభుత్వ విద్యాశాఖ అనుమతి లేకుండా కొన్ని పాఠశాలలు విద్యార్థుల అడ్మిషన్లను తీసుకుంటున్నాయని గ్రామస్తులు పెద్దకడబూరు మండల విద్యాధికారి అయినా బి రామమూర్తి కీ ఫిర్యాదు చేయడం జరిగినది అలాగే కొన్ని ప్రైవేటు పాఠశాలలలో విద్యార్థులకు కనీస వసతులు కూడా లేవు అని తెలియజేశారు.
ఈ సందర్భంగా మండల విద్యాధికారి బి రామమూర్తి మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ పాఠశాలను కూడా నిర్వహించుటకు అనుమతి లేదు అలా ఎవరైనా ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లేకుండా విద్యార్థుల అడ్మిషన్లను తీసుకుంటే అటువంటి పాఠశాలపై తక్షణమే చర్య తీసుకోబడును మరియు పాఠశాలను మూసి వేయబడును. అలాగే మండలంలో అన్ని ప్రైవేటు పాఠశాలలో కూడా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాల్సిందే అలా సౌకర్యాలు కల్పించని పాఠశాలపై శాఖపరమైన చర్యలు తీసుకోబడును అని తెలియజేశారు.

# అనాధ పిల్లలకు బోజనాలు పెట్టిన తాళ్లపూడి లక్ష్మణరావు



ఏలూరు జిల్లా ,పోలవరం జనసముద్రం న్యూస్ జులై 19(ప్రతినిధి)
అన్ని దానాల్లో కల్ల అన్నదానం గొప్పదని నమ్మి తన పుట్టినరోజు సందర్భంగా అనాధాశ్రమంలో పిల్లలకు ఒకరోజు అన్నం పెట్టి ఆకలి తీర్చారు పోలవరం గ్రామానికిచెందినతాళ్లపూడి లక్ష్మణరావు.. గురువారం తాళ్లపూడి లక్ష్మణరావు పుట్టినరోజుసందర్భంగా రాజమండ్రిలోని ఏకలవ్య అనాధ పిల్లల ఆశ్రమంలో లక్ష్మణరావు పుట్టినరోజు వేడుకలు జరుకున్నారు.అక్కడే కేక్ కట్ చేసి సుమారు 40 మంది పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులతో కలిసి పిల్లలకు భోజనాలు వడ్డించారు తన పుట్టినరోజున అనాధ పిల్లలకు భోజనాలు పెట్టాలని భార్య పిల్లల ఇచ్చిన సలహాతో ఏకలవ్య అనాధ పిల్లల ఆశ్రమంలో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని లక్ష్మణరావు తెలిపారు.. అనాధలైన పిల్లలందరినీ ఆ దేవుడు మంచి మార్గంలో నడిపిస్తాడని ఆశిస్తున్నామని అదేవిధంగా ఎవరైనా దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పిల్లల అనాధాశ్రమానికి సహాయ సహకారాలు అందించాలని లక్ష్మణరావు కోరారు.

# గురజాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన పల్నాడు జిల్లా కలెక్టర్



జనసముద్రంన్యూస్, జులై 19,
పల్నాడు జిల్లా, గురజాల.
పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు గురజాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గురజాల రెవెన్యూ డివిజన్ పరిధిలో వస్తున్న భూ సమస్యలు మరియు రెవెన్యూ సంబంధించిన సమస్యలు గురించి వివరాలు సేకరించారు. అదేవిధంగా ఎంతమంది రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సిబ్బంది పనిచేస్తున్నారు వారి వివరాలని సేకరించారు. అనంతరం రెవిన్యూ డివిజనల్ అధికారి కి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురజాల రెవెన్యూ డివిజన్ అధికారి రమాకాంత్ రెడ్డి మరియు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలిసారిగా గురజాల రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ అరుణ్ బాబును రెవెన్యూ డివిజన్ అధికారి రమణ కాంత్ రెడ్డి సాదరంగా కార్యాలయానికి ఆహ్వానించారు.

# గోశాలకు గ్రాస్ చాప్ కట్టర్ బహుకరణ



ఏలూరుజిల్లా, పోలవరం
జనసముద్రం న్యూస్ జులై 19 (ప్రతినిధి)
పోలవరం మండలం పోలవరం గ్రామం గోదావరి వృద్దుల ఆశ్రమంలో ఉన్న గోశాలకుఅవసరమైన గ్రాస్ చాప్ కట్టర్ (గడ్డిని ముక్కలుగా చేసే యంత్రాన్ని) క్రిష్ణారావుపేట వాస్తవ్యులు చొక్కాకుల అప్పారావు, వెంకట్రావు బందువు అయిన హైదరాబాద్ వాస్తవ్యులు రెడ్డి ఆనంద నరసింహ స్వామి వారి తల్లిదండ్రులు రెడ్డి పాదాలయ్య,బంగారమ్మ ల జ్ఞాపకార్థం శుక్రవారం గ్రాస్ చాప్ కట్టర్ బహుకరించారు. 1977 సంవత్సరం పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఈ మెషిన్ ను ఆశ్రమం గోశాలకు అందజేయడానికి క్రృషిచేసారు.ఈ సందర్భంగా 1977 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు తమ వంతు సహకారం ఈ ఆశ్రమానికి త్వరలో చేస్తామని హామీ ఇచ్చారు.

# ఏ కిస్కా బాప్, కిస్కా దాదా కా జాగీర్ హై...? : బిఆర్ఎస్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వివేకానంద్ ..

## కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది చారెడంత...? చెప్పేది బారెడంత...?

జనసముద్రం కూకట్ పల్లి ప్రతినిధి, జులై 19
నగరంలోని బిఆర్ఎస్ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు కె.పి.వివేకానంద్ , పల్లా రాజేశ్వర్ రెడ్డి రైతు రుణమాఫీ పై ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ.....

ప్రభుత్వం నిన్న సంబరాల పేరుతో ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేశారు. అసలు ప్రభుత్వం సంబురాలు ఎందుకు చేసుకుంటుందో ప్రజలకు చెప్పాలి..? డిసెంబర్ 9 లోపు రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పినందుకా...? నిబంధనల పేరుతో అందరికీ రుణమాఫీ కాకుండా కొందరికే రుణమాఫీ చేస్తూ మాట నిలబెట్టుకోనందుకా...? కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదు .

**కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది చారెడంత...? చెప్పేది బారెడంత...?**

ఎన్నికలకు ముందు ఎటువంటి నిబంధనలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి నేడు రేషన్ కార్డు లేని వారికి, ఇన్కమ్ టాక్స్ కట్టేవారికి, ప్రభుత్వ ఉద్యోగులకు రైతు రుణమాఫీ చేయకుండానే గతంలో ఎప్పుడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వమే రుణమాఫీ చేస్తుందని ప్రకటన




ద్వారా ప్రచారం చేస్తూ నమ్మబలుకుతూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నా రు.
మేము ప్రాతినిధ్యం వహిస్తున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బౌరాంపేట్ సహకార బ్యాంక్ లో 632 మంది రైతులు రుణాలు తీసుకుంటే అందులో సుమారు 500 మంది పైచిలుకు రైతులు రేషన్ కార్డును కలిగి ఉన్నారని కానీ కేవలం 11 మంది రైతులకు రుణమాఫీ చేశారని, అదేవిధంగా దూలపల్లి వ్యవసాయ బ్యాంకులో 100 మంది అర్హులైన రైతులు ఉంటే కేవలం 50 మందికి మాత్రమే రుణమాఫీ చేశారని మిగతా వారికి ఎప్పుడు రుణమాఫీ చేస్తారో ప్రభుత్వం తెలియజేయాలి.

అసలు ఈ రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం 2018ఎన్నికలమేనిఫెస్టోలోకూడా పొందుపరిచిందని వెంటనే ప్రభుత్వం ఎటువంటి నిబంధనలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి.

ఈ రైతు రుణమాఫీ చేసే విధానం చూస్తుంటే తూతూ మంత్రంగా రైతు రుణమాఫీ చేస్తున్నారే తప్పా రుణమాఫీలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.
గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతు రుణమాఫీపై ప్రభుత్వ ప్రకటనలపై మాట్లాడుతూ ఇది ఎవరు జాగీర్ అని అన్నారు. మరి నేడు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ పై ఇస్తున్న ప్రకటనలు, చేస్తున్న ప్రచారం, పెడుతున్న ఖర్చు ఎవరి...? ఏ కిస్కా జాగీర్, ఏ కిస్కా బాప్, దాదాకా జాగీర్...? రూపాయి, రూపాయి కూడా పెడుతున్నామంటూ డిప్యూటీ సీఎం భట్టి ఒక వైపు చెప్పుకుంటూ, మరోవైపు ఇలా ప్రకటనల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టడంలో అర్థం ఏంటి...? ఈ ప్రశ్నలకు ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి...?
ఎన్నికలుఅయిపోయినయ్.ప్రజలనుపరిపాలించేందు కు మీకు ఐదు సంవత్సరాలు అధికారం ఇచ్చారు. ప్రజలు మీకు ఇచ్చిన అధికారాన్ని సద్వినియోగం చేసుకొని ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 13 హామీలన్ని అమలయ్యే వరకు మిమ్మల్ని వదలం.

# సీతారామాప్రాజెక్ట్ పాతడిజైన్ ప్ర కారం కొనసాగించాలి

**♦సీతారామా ప్రాజెక్టు కు పూర్తి స్థాయి నిధులు కెటాయించాలి**
**♦సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా.నాగేశ్వరరావు డిమాండ్.**

కామేపల్లి జనసముద్రం జులై.19.:
సీతారామ ప్రాజెక్టును సాధించింది సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని. వీరభద్రం పాదయాత్ర అని సీతారామాప్రాజెక్ట్ పాతడిజైన్ ప్ర కారం కొనసాగించాలని సీతారామా ప్రాజెక్టు కు పూర్తి స్థాయి నిధులు కెటాయించాలని ఎటువంటి షరతులు లేకుండా పాసుపుస్తకం మీద తీసుకున్నా రుణాలు అన్నింటిని మాఫీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా.నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ కామేపల్లి మండల ప్లీనంకామేపల్లిమండలకేంద్రంలోవింజం.నాగభూష ణంఅధ్యక్షతనజరిగింది. ఈ ప్లీనానికి ముఖ్యఅతిథిగా హాజరైనసిపిఎంపార్టీజిల్లాకార్యదర్శినున్నా.
నాగేశ్వరరావు మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గారడి మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తుందని అన్నారు రైతులకు



బ్యాంకులో తీసుకున్న రుణాలు అన్నిటినీ ఎటువంటి షరతులు లేకుండా మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత నిబంధనలు పెట్టి రైతులను మోసం చేస్తుందని అన్నారు రైతుల ఉసురు తలిగిన ప్రభుత్వాలు ఏవి కూడా అధికారంలో లేవని అన్నారు. సీతారామ ప్రాజెక్టు కాలువఏనుకూరువరికి వచ్చిన దానిని మళ్లించుకొని కొంతమంది మంత్రులు జోక్యంతో వారి స్వలాభం కోసం ముగ్గురు మంత్రులు ఉన్న ప్రాంతానికి మళ్ళించడం జరిగిందన్నారు .తక్షణమే ఆ కాలవను అటు వెళ్లకుండా పాత డిజైన్ పాత మోడల్ ప్రకారం కొనసాగించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టును సాధించింది తమ్మినేని వీరభద్రం పాదయాత్ర తోనే అని అన్నారు. ఈ ప్రాంతప్రజలకు సాగునీరు త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతోనేఈ ప్రాజెక్టును నిర్మించాలని పాదయాత్ర చేసినప్పుడు ఈ ప్రాజెక్టును గుర్తించామని నిర్మించాలని డిమాండ్ చేయడం వలన నిధులు మంజూరు చేసి నిర్మిస్తున్నారు .ఎన్నికల్లో ఇచ్చిన హామీల వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని రెండు లక్షల రుణమాఫీఏకకాలంలో వర్తింపచేయాలని ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వాళ్ళందరికీ ఇవ్వాలని పోడు భూములకు పట్టాల ఇవ్వాలని సీతారామ ప్రాజెక్టు నిధులు తక్షణమే విడుదలచేయాలనికల్తీలేనిఎరువులుపురుగుమందు లు ప్రభుత్వం అందించాలని అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని తక్షణమే ఆరు గ్యారెంటీలోఅమలుచేయకపోతేఆందోళనపోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ ప్లీనంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి బాదావత్ శ్రీనివాస్ అరెం లక్ష్మి ఆడప ఉపేందర్ కిన్నెర రామచంద్రయ్య గుండా వెంకట్ రెడ్డి ఎస్.కె హుస్సేన్ రాంబాబు అజ్మీర నవీన్ రామకృష్ణ జానయ్య భాగం రామారావు రమేష్ గోపయ్య సకినాలు శీనివాస్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ రజిత దంపతులను ఘనంగా సన్మానించారు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 19
ఎంపీపీ ఎస్ కొత్తపేట హెచ్చీ నందు జి మోహన్ కి ఆత్మీయ వీడుకోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ పాఠశాలలో గత 14 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా పని చేసినటువంటి జి మోహన్ కి పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు వారు చేసినటువంటి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల సీనియర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ సింగ్ మరియు నాగ సరస్వతి సురేష్ బిచ్చ వెంకటస్వామి సిహెచ్ రవీందర్ మల్సూర్ కామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# కూకట్ పల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీ 4వ విడత క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



జనసముద్రం
కూకట్ పల్లి ప్రతినిధి, జులై 19
తెలంగాణలోప్రారంభమైన నూతన మరియు రెన్యువల్ సభ్యత్వం క్రమంలో భాగంగా కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ లో గల జనసేన పార్టీ ఆఫీస్ నందు నేడు కూకట్ పల్లి నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మొట్టమొదటగా తన సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం కార్యకర్తలకు అండగా నిలబడే సత్కార్యం అని, కార్యకర్తకి ప్రమాదవశాత్తు కష్టము వచ్చినప్పుడు వారి కుటుంబాలను జనసేన పార్టీ ద్వార ఆదుకోవడమే ఈ సభ్యత్వం యొక్క లక్ష్యం అని , జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ భావాలను మరియు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్తే నమోదు కార్యక్రమము జనసేన పార్టీకి మరియు ప్రజలకు ఒక వారధి లాగా ఉంటుందని , ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు చేయించుకోవాలని, జనసేన నాయకులు, వీర మహిళలు ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాముల అవ్వాలని అన్నారు .
ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

# శుక్రవారం కూకట్ పల్లి కేపీహెచ్బీ డివిజన్ కార్పొరేటర్ మందడి



జనసముద్రం కూకట్ పల్లి ప్రతినిధి, జూలై 19
కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, ఎన్ ఆర్ ఎస్ ఏ. కాలనీలోని మంజీరా పైప్లైన్ పనులను అలాగే 5వ ఫేస్ మరియు ఎస్ఎస్ కాలనీలో సేవరేజ్ పైప్ లైన్ పనులను పరిశీలించి సత్వరమే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులును కోరారు.. ఈ కార్యక్రమంలో హనుమంతరావు ఎఈ సాయి ప్రసాద్ వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్ ..తదితరులు పాల్గొన్నారు

# గురుపౌర్ణమి ఉత్సవాలకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని ముఖ్యఅతిథిగా రావలసిందిగా, వడ్డేపల్లి రాజేశ్వరరావు, కోరారు



జనసముద్రం కూకట్ పల్లి ప్రతినిధి, జూలై 19
జులై 21'వ తేదీన ఆదివారం నాడు కూకట్ పల్లి వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సాయిబాబ దేవాలయం నందు జరిగే గురుపౌర్ణమి ఉత్సవాలకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ని ముఖ్యఅతిథిగా రావలసిందిగా కోరుతూ ఉదయం వారి నివాసంలో రాజేందర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడ గురుపూర్ణిమ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని మీరు తప్పక రావాల్సిందిగా కోరుతున్నామని వడ్డేపల్లి రాజేశ్వరరావు ఈటెల రాజేందర్ ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పప్పు పటేల్ (వెంకట్ కాంత్) బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు సంఘం అసోసియేషన్ ఆఫ్ ఆం.ప్ర. ఉమ్మడి తూ.గో. జిల్లా కన్వీనర్ గా బత్తిన రామకృష్ణ



గోకవరం. జనసముద్రం న్యూస్ జులై 19
జై ఆంధ్ర – జై భారత్ సమాచార హక్కు సంఘం అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ గా బత్తిన రామకృష్ణ ను నియమిస్తూ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు బి హెచ్ సుమిత్రానందన్ ఉత్తర్వులు జారీ చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం డివిజన్ గోకవరం మండలం రంప ఎర్రం పాలెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ప్రముఖ సామాజికవేత్త జాస్మిన్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు అయిన బత్తిన వీర వెంకట రామకృష్ణ సమాచార హక్కు చట్టం 2005 పరిరక్షణ కు చేస్తున్న సేవలను జై ఆంధ్ర – జై భారత్ సమాచార హక్కు సంఘం అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు గుర్తించి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ గాను రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ డైరెక్టర్ గాను నియమించారని ఇంతటి గొప్ప అవకాశం ఇవ్వడం పట్ల బత్తిన రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బత్తిన రామకృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోనే కాకుండా ఉమ్మడి విశాఖ,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలలో సమాచార హక్కు చట్టం 2005 పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ ప్రజా సమస్య లను వెలికి తీయడం, జాస్మిన్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు తదితర అంశాలను పరిగణలోనికి తీసుకుని నన్ను గుర్తించి జై ఆంధ్ర – జై భారత్ సమాచార హక్కు సంఘం అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బి హెచ్ సుమిత్రా నందన్ గారు నన్ను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ గాను రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గాను నియమించారని వారు నాపై ఉంచిన నమ్మకాన్ని తప్పని సరిగా నిలబెడతానని తెలిపారు. ఆగస్టు 4 వ తారీఖున తణుకులో జరిగనున్న రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ లో వ్యవస్థాపక అధ్యక్షులు బి హెచ్ సుమిత్రా నందన్ గారి చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకోనునట్లు బత్తిన రామకృష్ణ తెలిపారు.

# మళ్లీ టీడీపీలోకి మాజీ నేతలు

## విశాఖ,కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని నేతలు తిరిగి సొంతగూటికి?



జనసముద్రం న్యూస్ అమరావతి ప్రతినిధి,జులై 19
తెలుగుదేశం పార్టీలో ఉన్న ప్పుడు ఆ పార్టీలో ఎంతో ఉన్నతస్థానం కల్పించినా, అధికారంపై ఆశ తో అటు వైపు వెళ్లినవారు మరికొంద రు వైసీపీ ఘోర పరాజ యం తర్వాత ఇక ఆ పార్టీ లో ఉండటం వేస్ట్ అనుకుం టున్న వారు తెలుగుదేశం పార్టీలోకి వచ్చేస్తామంటు న్నారు.
తప్పు చేశాం.. సరిదిద్దుకునే చాన్స్ ఇవ్వండంటూ అధిష్టానానికి వర్తమానం..
అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయంతో. గతంలో ఆ పార్టీలో చేరిన టీడీపీ మాజీ నేతలు మళ్లీ తెలుగుదేశం పార్టీ తలుపుతడుతున్నారట తెలియక తప్పు చేశాం సరిదిద్దుకునే చాన్స్ ఇవ్వండంటూ అధిష్టానానికి వర్తమానం పంపుతున్నారని సమాచారం. ఎలాగైనా టీడీపీలో తిరిగి చేరాలనుకుంటున్న వారిలో కొందరు.. తమకు రూట్ క్లియర్ అయిందని చెప్పు కుంటుండగా..మరికొందరు నేడో రేపో పసుపు కండువాలు కప్పుకోవడమే బ్యాలెన్స్ అని ప్రచారం చేస్తుండటం ఆయా నియోజకవర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది

# ప్రజలు మంచినీటిని కాచి వడబోసి తాగండి : మున్సిపల్ కమిషనర్



జనసముద్రంన్యూస్, జులై 19, పల్నాడు జిల్లా, మాచర్ల.
పట్టణంలోని మున్సిపాలిటీ ఆఫీసు ఆవరణలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ వాటర్ ట్యాంక్ లో పనిచేసే ఫిల్టర్ బెడ్స్ రెండు రోజుల క్రితం చెడి పోవటం జరిగిందని, కావున పట్టణ ప్రజలు గమనించి సహకరించాలని మాచర్ల మున్సిపల్ కమిషనర్ వెంకట దాసు కోరారు. వాతావరణం చల్లగా ఉంటుంది, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది ,కాబట్టి ప్రజలు మంచినీటిని కాచి వడబోసుకొని తాగాలని తెలిపారు. చెడి పోయిన ఫిల్టర్ బెడ్స్ ని యూనిక్ కెమికల్స్ వారిని బాగు చేయించడం జరుగుతుందన్నారు. అప్పటి వరకు ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయటం జరుగుతుందని కమీషనర్ తెలియజేశారు.

# రేవంత్ రెడ్డి, భట్టి చిత్రపటాలకు పాలాభిషేకం.రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న కోట వెంకటకృష్ణ



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జులై 19
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీలో భాగంగా రూ.లక్ష మాఫీకి చర్యలు తీసుకోవడంపై మండల పరిధి దెందుకూరు గ్రామ సొసైటీ చైర్మన్ వెంకటకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.ముందుగా దెందుకూరు
వైఎస్ఆర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులతో కలిసి వెంకటకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.సందర్భంగా వెంకట కృష్ణ మాట్లాడుతూ,గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మొదటి విడతగా రూ. లక్షలోపు రుణమాఫీకి శ్రీకారం చుట్టిందన్నారు.ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ అమలవుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో వూట్ల రాంబాబ, నాగార్జున్,జోసెఫ్,మాధవరావు చిన్న వెంకటేశ్వర్లు,కిషోర్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మచెరువు వద్ద పైప్ లైన్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



జనసముద్రం కూకట్ పల్లి ప్రతినిధి, జూలై 19
124 డివిజన్ పరిధిలోని ఇండియన్ బ్యాంక్ నుండి ఎల్లమ్మ చెరువు సర్ ప్లస్ నాలా వద్దకు రెండు కోట్ల రూపాయల నిధులతో జరుగుతున్న భూగర్భ పైప్ లైన్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డి.ఇ రమేష్, ఈ.ఇ గోవర్ధన్, ఎస్.ఇ చెన్నారెడ్డి, ఏ.ఇ శ్రావణి తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ ఉషముళ్ళపూడి ప్రధాన రహదారిలోని శుభోదయ కాలనీ పరిసర ప్రాంతాలలో రోడ్డు మీద నిలిచిపోతున్న వరద నీరుని ప్రస్తుతం నిర్మిస్తున్న పైప్ లైన్ల ద్వారా నేరుగా ఎల్లమ్మచెరువు సర్ ప్లస్ నాలలో కలిసేటట్లుగా ఏర్పాటుచేసి పైప్ లైన్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. చిన్న వర్షానికి కూడా గతంలో చాలాసార్లు ఇండియన్ బ్యాంక్ వద్ద నీరు నిలిచిపోయి పక్కన ఉన్న ఇండ్లలోకి, అపార్టుమెంట్ సెల్లార్ లలోకి నీరు చేరి ప్రజలు చాలా ఇబ్బంది పడేవారని గుర్తు చేశారు. ఇప్పుడు ఈ భూగర్భ పైప్ లైన్ నిర్మాణంతో వరద నీటి సమస్య తొలగిపోతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, యాదగిరి, మహేష్, ఫారూఖ్, ఖలీమ్, షకీల్ మున్నా, సంతోష్ బిరాదర్, ఉమేష్, బషీర్, అజామ్, వర్క్ ఇస్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## మహబూబాబాద్ మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు డైరెక్టర్ ఆఫ్ కమిషనర్ కు ఫిర్యాదు

**తేజావత్ వాసు నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి**
**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడ రమేష్ నాయక్**
**ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జులై 19
మహబూబాబాద్ మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం దాన కిషోర్ మరియు డైరెక్టర్ ఆఫ్ కమిషనర్ విపి గౌతమ్ గారిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిగపురం పదవ వార్డు వీర తండాకు చెందిన భూక్య శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులకు సంక్రమించిన వారసత్వ భూములు సర్వేనెంబర్ 273, 274,275,278, 279 లలో ఉండబడిన భూములు జిల్లా కోర్టు, హైకోర్టు ఎస్సీ ఎస్టీ కమిషన్ యందు కేసు పెండింగ్లో ఉండి కూడా భూ కబ్జాదారులు ఇచ్చే డబ్బులకు ఆశపడి మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ అక్రమంగా గృహ నిర్మాణం ఇస్తున్నారు. అదే సర్వే నెంబర్ గల భూములలో భూక్య శ్రీను మరియు వారి కుటుంబ సభ్యులు గృహ నిర్మాణాలకు అనుమతుల కోసం దరఖాస్తు చేసుకుంటే వాటిని మీరు దరఖాస్తు చేసుకున్న సర్వే నెంబర్ గల భూములు కోర్టు వివాదాలలో ఉన్నాయని రద్దు చేస్తున్నారు. ఈ విషయంపై భూకబ్జాదారులు గృహ నిర్మాణ అనుమతుల కోసం దాఖలు చేసిన వాటి ధ్రువపత్రాలను ఆర్టిఐ చట్టం కింద ఇవ్వాలని కోరగా వాటికి సంబంధించిన వివరాలు దొరకడం లేదని లిఖితపూర్వంగా రాసిచ్చారు. అంటే ప్రస్తుతం మున్సిపాలిటీలో కంప్యూటర్లు పనిచేస్తున్నాయా లేదా వాటికి సంబంధించిన హార్డ్ కాపీలు ఎవరు దొంగలించారు అని ప్రశ్నించారు. దీనిపట్టే తెలుస్తుంది మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఎంత అవినీతి అక్రమాలు జరుగుతుందో అని వాపోయారు. కావున మహబూబాబాద్ మున్సిపాలిటీలో అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వారిని సస్పెండ్ చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో శ్రీను నాయక్. పదవ వార్డు కౌన్సిలర్, భూక్య రవీందర్ నాయక్, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్థావారాలపై పోలీస్ దాడులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 19
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ఆదేశాలమేరకుగుడుంబా తయారీని సమూలంగా నిర్మూలించాలని ఉదేశ్యంతో ఈరోజు తెల్లవారుజామున నుండి దాడులు నిర్వహించి గ్రామస్థులకు గుడుంబా వాళ్ళ జరిగే నష్టాల గురించి, వాటితో పాటు కొత్త చట్టాలు, సైబర్ నేరలు, ఆన్లైన్, ఆర్థిక మోసాలు, బాల్య వివాహాలు,లైంగిక దాడులు మరియు కఠిన శిక్షల పైన అవగాహన కల్పిస్తున్న మహబూబాబాద్ జిల్లా పోలీసులు అధికారులు మరియు సిబ్బంది.
ఈ దాడులలో జిల్లా పరిధిలో మొత్తం 273 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, నల్ల బెల్లం 187 కేజీలు, 5640 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసి 32 కేసులు నమోదు చేయడం జరిగిందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ప్రకటనలో తెలిపారు.
జిల్లా వ్యాప్తంగా జరిపిన ఈ దాడులలో డిఎస్పీలు , సీఐలు , ఎస్.ఐలు మరియు సిబ్బంది కలిపి 130 మంది పాల్గొన్నారు.
మహబూబాబాద్ జిల్లా లో ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారీ చేసినట్లయితే వారిని బైండోవర్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దాడులు నిర్వహించిన అనంతరం గ్రామస్థులకు గుడుంబా వాళ్ళ జరిగే నష్టాలని వివరించి అవగాహన కల్పించారు.
నూతన చట్టాలు గురించి, సైబర్ నేరాలు, ఆన్లైన్, ఆర్థిక మోసాలు, బాల్య వివాహాలు,లైంగిక దాడుల గురించి, కొత్త చట్టాలు అమలు చేసే కఠినమైన శిక్షల గురించి అవగాహన కల్పించారు.
అంతే కాకుండా మీ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో ఎవరైనా గుడుంబా తయారీ చేస్తునట్టు తెలిసిన అమ్మిన వెంటనే దగ్గరలోని పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలని కోరారు. వారి వివరాలు గొప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

## మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి జిల్లా మత్స్యశాఖ అధికారిని నాగమణి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జులై 19
మానుకోట జిల్లాలో ఉన్న మత్స్యకారులంతా ఆర్థికంగా ఎదగాలని దానికి తగిన సహాయ సహకారాలు అందించినందుకు జిల్లా మత్స్యశాఖ ఎప్పుడూ తోడుగా ఉంటుందని అన్నారు జిల్లా మత్స్యశాఖ అధికారిని నాగమణి నేడు జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో మానుకోట మత్స్య పారిశ్రామిక సొసైటీ సభ్యత్వం కార్డులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న చెరువు కుంటలు ఆక్రమణకు గురికాకుండా ఎల్లవేళలా పర్యవేక్షిస్తూ చేపలు పట్టుకునేందుకు మత్స్యకారులకు సబ్సిడీతో కూడిన రుణాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని దీనిని మత్స్య కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు వర్షాకాలం వేల వేటకు వెళ్లే మత్స్యకారులందరూ అప్రమత్తంగా



ఉండాలని అధికంగా ప్రవహిస్తున్న వాగులలో వేటకు వెళ్ళవద్దని ఈ సందర్భంగా ఆమె మత్స్యకాలను కోరారు ఇట్టి కార్యక్రమంలో మత్స్య శాఖ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్శ్రీనివాస్ మత్స్య పారిశ్రామిక మహబూబాబాద్ అధ్యక్షులు సింగం అశోక్ సొసైటీ కార్యదర్శి పిల్లి దశరథ, డైరెక్టర్లు డోలి ఉపేందర్, భూముల శ్రీరాములు, తోట యాదగిరి, కోళ్ల రవి,దేశబోయిన అనిల్ కుమ

## ఫోటో గ్రాఫర్ల పండగ ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ను ఆవిష్కరించిన రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్



జనసముద్రం న్యూస్ జూలై 19
యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 26,27,28 తేదీల్లో జరగబోయే ఫొటో ఎగ్జిబిషన్ ఎల్బీనగర్ లోని కేబిఆర్ కన్వెన్షన్ హాల్లో జరగబోయే ఫోటో గ్రాఫర్ల పండగ ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్ను రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ అధ్యక్షులు వెన్ రెడ్డి రాజు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ మూడు రోజులు జరిగే ఫోటోగ్రాఫర్ల పండుగ ఫోటో ఎగ్జిబిషన్ కి చౌటుప్పల్ మండలం నుండి అధిక సంఖ్యలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ లు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తంబరేణి రవీందర్ మండల అధ్యక్షులు తొర్పునూరి సాయిలు గౌడ్ గౌరవ అధ్యక్షులు విశ్వనాథ్ చంద్రశేఖర్ చింతల గణేష్ మెట్టు రామచంద్రారెడ్డి ఉడుగు రమేష్ గౌడ్ ఉపాధ్యక్షులు గంగాపురం కాటంరాజు గౌడ్ తమ్మ కొంద నవీన్ ప్రధాన కార్యదర్శి సుక్క స్వామి కోశాధికారి వనం ఋషి సహాయ కార్యదర్శి రోషణ గారి రాఘవేంద్ర గౌడ్ కందగట్ల కృష్ణ భారత మధు పగడాల శంకర్ దేశ గొని రాజు నల్లంకి మహేష్ కందగట్ల శంకర్ ఎలక రాజు నరేష్ లక్కు సత్తి నాని వనంరాజేష్చిదుగులనవీన్జాజులరామకృష్ణ పాల్గొన్నారు.

## ఐకెపి వివో ఏ ల సమస్యలు పరిష్కరించాలి కృష్ణవేణి ఐకెపి వి ఓ ఏ ల సంఘం జిల్లా అధ్యక్షురాలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జూలై 19
కుమ్మరి కుంట్ల నాగన్న సి ఐ టీ యు జిల్లా ఉపాధ్యక్షులుఐకెపివివోఏలసమస్యలుపరిష్కరించాలని ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఎం ల్ ఏ ఎమ్మెల్యే లకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది
దీని ఉద్దేశించి కృష్ణవేణి నాగన్న మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు తక్కువ వేతనం ఇచ్చి జరుగుతుంది కాబట్టి పెరిగిన ధరలకు అనుగుణంగా మాకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గ్రేడింగ్ తో సంబంధం లేకుండా పత్తి నెల వేతనాలు వివో ఏ వ్యక్తిగత కథలు చెల్లించాలని ప్రతి గ్రామ సంఘానికి లాప్టాప్ సౌకర్యం నెట్ సౌకర్యం కల్పించాలని జీవో నెంబర్ 58 ని సవరించాలని



వివోఏలకు మూడు నెలలకు ఒకసారి రద్దు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని 10 లక్షల సాధారణ భీమా ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని అర్హులైన పిఓఏలను సీసీలుగా పదోన్నతులు కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా ఐకెపి వివోఏలకు ఒకే రకమైన యూనిఫామ్ ఇవ్వాలని సెల్ఫ్ ఉద్యోగులుగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని మహిళా వివోయులకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని ఎస్ హెచ్ జి మీటింగ్స్ ని రద్దు చేయాలని వాళ్ళు డిమాండ్లతో ఎమ్మెల్యే గారికి మెమోరాన్ని ఇవ్వడం జరిగింది తక్షణమే ఈ డిమాండ్ పరిష్కరించాలని లేనియెడల రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐకెపి వివో లను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు
ఈ కార్యక్రమంలో ఐకెపి వివో ఎలా జిల్లా నాయకులు వెలిశాల సుధాకర్ గుడిబైన పవన్ లలిత కవిత శోభ వీరన్న రాణి మంజుల సుధాకర్ శ్రీలత వెంకటలక్ష్మి రాజు మల్లేష్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీఓ కు వినతి పత్రం

జనసముద్రం దేవరకొండ ప్రతినిధి జులై :19
దేవరకొండ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆర్డిఓ ఆఫీస్ కి వినతి పత్రం. 2023 జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టో అభయ హస్తం లో మీరు ఇచ్చిన హామీలు మా మార్గంలో కొంత విశ్వాసాన్ని కలుగజేసినయని మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలలు పూర్తయిన సందర్భంగా మా సమస్యల పరిష్కారం కొరకై దృష్టి సారించవలసిందిగా కోరుతున్నాము, అభయ హస్తం లో పేర్కొన్న హామీ ప్రకారం జీవో 15 తేదీ 19-2-2009 ముదిరాజ్/ముత్త రాసి/తెలుగోలు బి సి డి నుండి బీసీఏలోకి మార్చాలని చేసి తక్షణమే దాని బీసీఏలో మార్చడం జరగాలని సుప్రీంకోర్టు ఆదేశాల



ప్రకారం ఎస్ ఎల్ సి 11-10-2022 ఈ సమస్యను రాష్ట్ర బీసీ కమిషనర్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసినందుకు తెలంగాణ బీసీ కమిషనర్ తగిన ఆదేశాల జారీ చేసి పై హామీని అమలు చేయగలరు దేవరకొండ ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు రాస మల్ల నాగయ్య గారి ఆధ్వర్యంలో ఆర్డిఓ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ జింకల లింగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి రెడ్డి శంకర్, రూరల్ మండల అధ్యక్షులు తూటుపల్లి శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు జింకల రవి, కోశాధికారి కొప్పెర శ్రీను, సహాయ కార్యదర్శి జింకల మధు, తూట్పల్లి శంకర్, బద్దిక శ్రీను, నీలం వెంకటయ్య, ఫంగ శ్రీను, రెడ్డి శ్రీను, నీలం అంజయ్య, నీలం నవీన్, జింకల శ్రీను, సైదులు తదితరులు పాల్గొన్నారు

## కిన్నెరసాని ప్రాజెక్టును సందర్శించి,పరిసర లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

కొత్తగూడెం నియోజవర్గం రిపోర్టర్
జనసముద్రం న్యూస్ జూలై 19
గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కిన్నెరసాని రిజర్వాయర్ లోకి భారీగా వరద నీరు చేరుతుండడంతో అక్కడ ప్రస్తుత పరిస్థితిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పరిశీలించారు.అక్కడ ఉన్న అధికారులను ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో,అవుట్ ఫ్లో,స్టోరేజ్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కిన్నెరసాని నది పరివాహక లోతట్టు ప్రాంతాలను సందర్శించారు.
రాబోయే రెండు రోజులు కూడా భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలందరూ



అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.కిన్నెరసాని నది గేట్లు ఓపెన్ చేసే సమయాల్లో లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామం నుండి ఎప్పటికప్పుడు పరిస్థితిని గురించి సమాచారాన్ని సేకరించి అవసరమైతే అక్కడికి చేరుకొని ప్రజలకు అండగా ఉండాలనితెలియజేసారు.అనంతరంరాజాపురం,యానంబైలు గ్రామాల మధ్యలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్ ను సందర్శించారు.

## బీబీనగర్ పెద్ద చెరువు అలుగు పనులను పర్యవేక్షిస్తున్న గోలి పింగల్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.19,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్
పట్టణంలోని పెద్ద చెరువు అలుగు పనులను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సారథ్యంలో అలుగుపటిష్టత రానున్న వర్షాకాలంలో నీరు లీకేజీ కాకుండా ప్రభుత్వ తక్షణ సాయం కింద నిధులు మంజూరు చేయించి పనులను ప్రారంభింపజేసి పర్యవేక్షిస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.వారితో పాటు కాంగ్రెస్ నాయకులు నారగోని మహేష్ గౌడ్,కొలిచేలిమి రాము,బింగి జంగయ్య యాదవ్,ఎండి అస్గర్ అలీ,పెంచికల శ్రీకాంత్,వెంకటస్వామి,శంకరన్న,పిట్టల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై సమీక్ష సమావేశం






యాదాద్రి భువనగిరి జిల్లా
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్జూలై.19:
కలెక్టరేట్ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు, నోట్ బుక్స్ బట్టలు, దుప్పట్లు ఇవ్వాలని, విద్య రంగ సమస్యలు పరిష్కరించాలి




జనసముద్రం దేవరకొండ ప్రతినిధి జులై :19
దేవరకొండలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిఆర్డిఓకివినతి పత్రం అందజేయడం జరిగినది దేవరకొండ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐదేవరకొండడివిజన్కమిటీ ఆధ్వర్యంలో విద్యరంగసమస్యలుపరిష్కరించాలని దేవరకొండ పట్టణ కేంద్రంలో భారీ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డిఓ శ్రీరాములు కి వినతిపత్రం అందజేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్ నాయక్ బుడిగ వెంకటేష్,ఆడెపు సిద్దు, చరణ్, ఇద్దిరాములు, సాయి, మనోజ్, రోహిత్,అనూష,మంజుల, ఉమా, శైలజ, హరిణి రమాదేవి, రేఖశ్రీ తదితరులు పాల్గొన్నారు

## పిల్లలలో పోషకాహార ప్రాముఖ్యత పోషణ స్థాయి అవగాహన కార్యక్రమం



చొప్పదండి(జనసముద్రం న్యూస్,జులై :19):
మండలంలో శుక్రవారం రోజున సభ వెదురుగట్ట గ్రామంలో జరిగిన పోషణ స్థాయి కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ రమాదేవి మహిళా సాధికారీత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శైలజ అంగన్వాడీ టీచర్స్ లక్ష్మి నర్సమ్మ ఆయా తల్లులు హాజరు అయ్యారు.
ఈ కార్యక్రమంలో పోషకాహార ప్రాముఖ్యత పిల్లలలో పోషణ స్థాయి అనేమియా కిచెన్ గార్డెన్ మహిళలు మరియు పిల్లలకు సంబందించిన సమాచారం గూర్చి హెల్ప్ లైన్ నంబర్స్ పై అవగాహన కలిపించడం జరిగినది.

## డెమోక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ (డి జె ఎఫ్) పాదయాత్ర.



జనసముద్రం న్యూస్,హుస్నాబాద్ 19:
హనుమకొండ జిల్లా అంబేద్కర్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు డి జె ఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి మరియు రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, జర్నలిస్టులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలు ఇవ్వాలి,జర్నలిస్టులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి,ప్రైవేటు పాఠశాలలో ఫీజు 25శాతం రాయితీ ఇవ్వాలి, అంటూ కాలినడకన అంబేద్కర్ చౌరస్తా నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేసి కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు.

# పిల్లల ప్రవర్తన పై దృష్టి సారించాలి:తాండూర్ సిఐ కుమార స్వామి

జనసముద్రం దినపత్రిక , జులై 19:
మంచిర్యాల జిల్లా తాండూరు మండలం లోని వివిధ గ్రామాల్లో పోలీసులు అవగాహన సదస్సులు నిర్వహించారు.

పిల్లల ప్రవర్తన పై దృష్టి సారించాలని తల్లిదండ్రులకు ప్రజలకు తాండూర్ సీఐ కుమారస్వామి సూచించారు. శుక్రవారం రోజున మాదారం టౌన్షిప్, మాదారం త్రీ ఇన్క్ లైన్ గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించారు. పిల్లలు ఏం చేస్తున్నారు ఎలా చదువుతున్నారు ఎవరితోస్నేహంగాఉంటున్నారువారుమంచివారాకా దా అనుక్షణం తెలుసుకోవాలని అన్నారు.
నేర ప్రవృత్తిని మార్చుకోక పోతే ఉపేక్షించే లేదని గంజాయి రవాణా, అమ్మకం,ఈవ్ టీచింగ్,సైబర్ నేరాలు, రౌడీయిజం,గుడుంబా మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని అన్నారు. వివిద కేసులలో ఉన్న





వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.
జిల్లాలోగంజాయినిపూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. మరోసారి ఇలాంటి నేరాలు చేసిన వారిపై పిడి యాక్టు కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు సూరం రవీందర్, యశోద, కాంగ్రెస్ నాయకులు కడారి రత్నాకర్ రావు పుట్ట శ్రీనివాస్,కాపార్తి సుభాష్, కృష్ణ పెల్లి లక్ష్మణ్ , తోట శ్రీనివాస్, సుభాకర్,టిఫిన్ సెంటర్ క్రాంతి, రాహుల్, గున్నాలశేఖర్,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం

## బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్



జనసముద్రం దేవరకొండ ప్రతినిధి జులై. :19
దేవరకొండ నియోజకవర్గం పి ఏ పల్లి మండలము అజ్మా పురం గ్రామంలో బి ఆర్ ఎస్ కార్యకర్త గుండాల సాయిలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు హైద్రాబాద్ లో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది తమ స్వగ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న గుండాల సాయిలు గారిని పరామర్శించి తమ వంతు సహాయంగా బి ఆర్ ఎస్ పార్టీ నియోకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇరగదిండ్ల గోవర్ధన్ గారి చేతుల మీదుగా 10.000పది వేల రూపాయలను ఆయనకు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇరుగదిండ్ల రామకృష్ణ గారు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇరగదిండ్ల గోవర్ధన్, మాజీ ఉపసర్పంచ్ ఆకనబోయిన వెంకన్న యాదవ్ , మాజీ వార్డ్ మెంబర్ భీమగోని అఖిల్ ,యాదవ సంఘం అధ్యక్షులు ఫంగ కృష్ణయ్య ,ఎస్సీ సెల్ అధ్యక్షులు గార్లపాటి సైదయ్య,మాజీ సి ఏ పి ఎస్ సి డైరెక్టర్ నీలకంఠం చిన్న రాములు, వసుకుల వెంకటయ్య, జటావత్మోహన్,జటావత్ శ్రీరామ్ పాల్గొనడం జరిగింది.

# ఏ బి సి డి వర్గీకరణ నె ఎమ్మార్పీఎస్ లక్ష్యం:మేడి పాపయ్య మాదిగ

యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.19)
జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట పట్టణంలో లక్కీ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజున ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఎమ్మార్పీఎస్ రాష్ట్రస్థాయి సదస్సు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్ మాదిగ గారి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య ముఖ్య అతిథులుగా హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో మాదిగ మాదిగ ఉపకులాల న్యాయమైన డిమాండ్ ఏబిసిడి వర్గీకరనే అని అన్నారు.వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు.గత 10 సంవత్సరాల క్రితం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారానికి వస్తే వంద రోజులలో ఏబిసిడి వర్గీకరణ చేసి చట్టబద్ధ కల్పిస్తామని మాట ఇచ్చి మాదిగలను మోసం చేస్తూ ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి వర్గీకరణ అంశాన్ని మాట్లాడకుండా మోసం చేస్తుందనిఆయన కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు.



వర్గీకరణ లేకపోవడం వలన మాదిగలు విద్యా ఉద్యోగ అవకాశాలకు దూరంగా ఉన్నందున జాతి వెనుకంజులోఉందనిఆవేదనవ్యక్తంచేశారు.
రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నిర్మాణానికై ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై పని చేయాలని మాదిగలకు పిలుపునిచ్చారు.వర్గీకరణ సాధనకై వచ్చేనెల 9న హ లోమాదిగచలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టనున్నామని మాదిగలకు పిలుపునిచ్చారు.ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన మాదిగల సత్త చాటుతామని కేంద్రప్రభుత్వాన్ని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సంద్రపల్లి వెంకటయ్య,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్,మేధావుల ఫోరం డాక్టర్ రాజమౌళి,డాక్టర్ మల్లేష్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గెలువయ్య,ఏ దాసి మోహన్,మంచాల యాదగిరి,బోట్ల శంకర్,క్యాసగల్ల రమేష్,బూసి మహేష్,బొట్ల శీను,భైరపాక నాగరాజు,సంఫీ స్వామి,రంగాపురం స్వామి,వడ్లకొండ శ్రీకాంత్,గుర్ర మహేందర్ కుమార్,రాష్ట్ర నాయకులు, మహిళా విభాగం అధ్యక్షులు కార్యదర్శి,వివిధ జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు మండల నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ధర్నాను విజయవంతం చేయాలి

జన్నారం మండల విలేకరి,
జనసముద్రం న్యూస్, జూలై 19
హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని విశ్వకర్మ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్ కోరారు. శుక్రవారం సాయంత్రం జన్నారంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వడ్రంగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వడ్రంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణమాచారి జూలై 21న హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద ధర్నా చేయనున్నారు అని తెలిపారు.
ఆ ధర్నాకు అందరూ తరలి రావాలని ఆయన కోరారు.



ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ మృతి



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.19,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి రోడ్డులో రోడ్డు ప్రమాదంలో బీబీనగర్ మండల పరిధిలోని నీలతండా (గుర్రాల దండి) గ్రామ మాజీ సర్పంచ్ నునావత్ శ్రీనివాస్ నాయక్ మృతి చెందాడు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# 4వ వార్డు సచివాలయ అధికారులతో చర్చించి ఆ వార్డు ప్రజల సమస్యలు తెలుసుకున్న కొమెర





జనసముద్రంన్యూస్, జులై 19,
పల్నాడు జిల్లా,
మాచర్ల పట్టణం.
మాచర్లనియోజకవర్గశాసనసభ్యులు జూలకంటిబ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు శుక్రవారం 4వ వార్డులో ఉన్న సచివాలయం లోకి వెళ్లి ఆ యొక్క వార్డు లో నివసిస్తున్న ప్రజల యొక్క సమస్యలను, ఇబ్బందులను ఆ వార్డు సచివాలయ అధికారులతో చర్చించి ఆ ప్రజల యొక్క సమస్యలు తెలుసుకోవడం జరిగింది. వారి ఇబ్బందులను, సమస్యలను మాచర్ల నియోజకవర్గం శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని తెలియజేయటం జరిగింది.
ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు, 4వ వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# చల్లతోగు గ్రామానికి మద్దతు తెలుపుతూ గ్రామసభ తీర్మానం చేసిన చదలవాడ గ్రామ పంచాయతీ లక్కవరం, గొడ్లగూడెం గ్రామ పెద్దలు



## ధన్యవాదాలు తెలిపిన చల్లతోగు గ్రామవాసులు

జనసముద్రం న్యూస్ చింతూరు 19 జులై 2024:
చింతూరు మండలం చదలవాడ గ్రామ పంచాయతీ లక్కవరం గ్రామ రచ్చ బండ యందు చల్లతోగు గ్రామస్తుల పోడు భూమిహక్కుపట్టాలుపొందుటకు మరియు పలు సమస్యల పరిస్కారానికి లక్కవరం పటేల్ మాజీ సర్పంచ్ సాదుల దారయ్య మరియు అటవీ హక్కుల చైర్మన్ మడకం కన్నయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది, ఈ గ్రామ సభలో ముఖ్యంగా చెల్లతోగు గ్రామ ప్రజలు చల్లతోగు యందు 2005 పూర్వంమే పోడు కొట్టుకొని ,సుమారు 30 సంవత్సరాలకు పైబడి సాగు చేస్తున్నారు, కావున పోడు హక్కు పత్రాల పొందే విషయంలో పూర్తిగా మద్దతు తెలుపుతూ తెలియపరిచారు, అనంతరం చల్లతోగు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు, ఈ కార్యక్రమంలో ఆదివాసీ రాష్ట్ర నాయకులు బాడిశ బిక్షం దొర,తుర్రం సుబ్బయ్య, సాదుల బుచ్చయ్య గ్రామ పటేల్, అటవీ హక్కుల చైర్మన్ మడకం కన్నయ్య, లక్కవరం చదలవాడ మాజీ సర్పంచ్ సాదుల దారయ్య, వార్డ్ మెంబర్ మడకం కన్నా రావు, పూసం వీరయ్య, కట్టం దేవయ్య, మడకం కన్నయ్య, గొడ్లగూడెం పెటేల్ పూజారులు కోల తన్మయ్య, కోల యరయ్య, చల్లతోగు పటేల్ సోవలం ముత్తయ్య, పాయం రామయ్య, పాయం జోగయ్య, కృష్ణ రావు, మూడు గ్రామస్తుల ప్రజలు మరియు మహిళలు పాల్గొన్నారు

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**-అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి......**

**-సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుబాబు**



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జులై 19:- సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుబాబు మాట్లాడుతూ... ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉదృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది. కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దు. పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి పోలీస్ శాఖ తరపున 24/7 అందుబాటులో ఉంటుంది. ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజల సహకరించాలి అని కోరారు.

# గంజాయి, గుట్కా అక్రమ రవాణా పై జిల్లాను జల్లాడ పడుతూ స్పెషల్ డ్రైవ్స్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జులై 19
**మహబూబాబాద్ జిల్లా పోలీసులు**
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గంజాయి, గుట్కా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి మహబూబాబాద్ జిల్లా లో యువత మాదకద్రవ్యల బారిన పడకుండా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు చేపట్టి జిల్లాను జల్లాడా పడుతున్నారు.అంతే కాకుండా జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది.
**ఈ సందర్బంగా ఎస్పీ ......**
మద్యం తాగి వాహనాలు నడిపి ఇతరుల మరణాలకు కారణం కారాదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు, పెండింగ్ చలాన్లు, హెల్మెట్ ధారణ, తదితర విషయాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు . తాగి వాహనం నడిపేవారు మానవబాంబులాంటి వారన్నారు. పోలీసులు చేసేవాహనతనిఖీలుకేవలంప్రజలప్రాణరక్షణకోసమేనన్నా



రు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మద్యంసేవించి వాహనాలు నడపడం వల్లనే జరుగు తున్నాయని అన్నారు.యువతమద్యంసేవించి వాహనాలు నడపవద్దని, తల్లిదండ్రులు కన్న కలలు కల్లలు చేయవద్దన్నారు. ప్రతి పోలీస్స్టేషన్ పరిధిలో ప్రతిరోజు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై తనిఖీలు చేస్తారన్నారు.

# కనిపించని పల్లె వెలుగు బస్సు ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులు



జూలై 19 (జనసముద్రంన్యూస్ చింతపల్లి): దేవరకొండ డిపో నుండి కేవలం ఒక పల్లె వెలుగు బస్సు ఉదయం ఎనిమిది గంటలకు బయలుదేరి సంతోషనగర్ వరకు వెళుతుంది ఆ బస్సు తిరిగి 12 గంటలకు మల్లేపల్లి వరకు వచ్చి తిరిగి హైదరాబాద్ పోతుంది ఆ పల్లె వెలుగు బస్సు తిరిగి డిపో చేరుకుంటుంది దీనితో ప్రజలు విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని బిజెపి రాష్ట్ర నాయకులు ధరణిపతి రమణారావు అన్నారు ఈ సందర్భంగా ధరణిపతి రమణారావు మాట్లాడుతూ దేవరకొండ హైదరాబాద్ రూట్లలో ఎక్కువ మొత్తంలో ఎక్స్ప్రెస్లు మాత్రమే తిరుగుతూ ఉన్నాయి ఆర్డినరీ బస్సులు లేకపోవడంతో దగ్గర స్టేజిలో ఉన్న ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు దేవరకొండ డిపోలో ఉన్న సగానికి పైన పల్లె వెలుగు బస్సులను నల్లగొండ మిర్యాలగూడ కల్వకుర్తి రూట్లలో అధిక సంఖ్యలో వెళుతున్నాయి అదేవిధంగా కాలేజీ పాఠశాల విద్యార్థులకు బస్సుపాస్ ఉన్నప్పటికీ కూడా పల్లె వెలుగు మాత్రమే పరిమితమై ఉన్నాయి బస్సు పాస్ ఇచ్చినప్పుడు మాత్రం పల్లె వెలుగు బస్సు ఎందుకు నడపరు విద్యార్థులు ప్రజలు కోరుతున్నారు దేవరకొండ నుండి సాయంత్రం ఏడు గంటలకు మాల్ వరకు ఒక ఆర్డినరీ బస్సు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు ఈ విషయంపై అధికారులు ఇకనైనా స్పందించి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కోరుచున్నారు ఈ విషయంపై రీజినల్ మేనేజర్ నల్గొండ గారికి దేవరకొండ డిఎం గారికి చరవాణి ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగింది డిఎం స్పందించి ఇప్పటికైనా ఉదయం సాయంత్రం వేళల్లో ఆర్డినరీ బస్సు సర్వీసులు నడపాలని ప్రజలు కోరుచున్నారు

# ఈటలకు ప్రత్యేక ఆహ్వానం



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,
ఉప్పల్ ప్రతినిధి జులై 19:-
మల్కాజ్‌గిరి లోకసభ సభ్యుడు ఈటెల రాజేందర్ గారిని శామీర్పేట్ లోనివారినివాసంలోమర్యాదపూర్వకంగా కలిసి హైదరాబాదు పాత బస్తీ లో జరిగే మహాకాళి బోనాల ఉత్సవాలలో పాల్గొనాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పాజి బలవంత చారి, దోరేటిఆనంద్‌గుప్తా, దేవర శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు..

# ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించాలి



జన్నారం మండల విలేకరి,
జనసముద్రం న్యూస్, జూలై 19
జన్నారం పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఉన్న వివిధ కోర్సులలో రెండో దశ ప్రవేశాలకు ఆసక్తిగల విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్ కోరారు. శుక్రవారం జన్నారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ వివిధ కోర్సులలో ప్రవేశానికి ప్రభుత్వం గడువును 21వ తేదీవరకు పొడిగించిందన్నారు. తగిన ఆసక్తి, అర్హత గల విద్యార్థులు ఐటిఐ వెబ్సైట్లో నిజ ధ్రువీకరణ పత్రాలను అప్లోడ్ చేసి దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు. ఈ విషయాన్ని విద్యార్థులు గమనించాలని ఆయన సూచించారు.

# వడ్రంగుల నూతన కమిటీకి సన్మానం



జన్నారం మండల విలేకరి, జన సముద్రం న్యూస్ జూలై 19
జన్నారం మండలం వడ్రంగుల నూతన కమిటీని స్వర్ణ కారులు ఘనంగా సన్మానించారు.శుక్రవారం రోజున సాయంత్రం పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో వడ్రంగుల సంఘం మండల అధ్యక్షుడు వేయి కండ్ల రవి చారి,పట్టణ అధ్యక్షులు కొత్తపెల్లి శేఖర్,ప్రధాన కార్యదర్శి చింతల శేఖర్, అధికార ప్రతినిధి రేవెల్లి తిరుపతి లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులు శ్రీరాముల గంగాధర్, ఉపాధ్యక్షులు రామచంద్రం, సభ్యులు ముమ్మడి రమేష్, సత్తన్న,శ్రీనివాస్,నవీన్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram